# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 141 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 11 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 141 11-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## విదేశీ పర్యటన నుంచి భారత్‌కు
## తిరిగి వచ్చిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ :** విదేశీ పర్యటన ముగించుకుని నేడు ప్రధాని మోడీ భారత్‌కి తిరిగి వచ్చారు. జూలై 2 నుంచి 9 వరకు ప్రధాని మోడీ ఆరు దేశాల్లో పర్యటించారు. ఘనా, ట్రినిడాడ్, టొబాగో,అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో మోడీ పర్యటించారు. బ్రెజిల్‌లో రియో వేదికగా జరిగిన 17వ బ్రిక్స్ సదస్సుకి ఆయన హాజరయ్యారు. ఇప్పటివరకు భారత ప్రధానులెవ్వరూ ఘనా దేశంలో పర్యటించలేదు. తొలిసారి ప్రధాని మోడీ జూలై 2న ఘనా దేశంలో పర్యటించారు.

## టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం
# కొత్త సంస్కరణలు తీసుకొస్తాం
### సీఎం చంద్రబాబు




సత్యసాయి జిల్లా, జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పాఠశాలలు పవిత్ర దేవాలయాలు.. మన పిల్లల్ని తీర్చిదిద్ది జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (మెగా పీటీఎం-2.0) సమావేశానికి సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేను అనుకునే లక్ష్యాన్ని నెరవేరుస్తాననే ధైర్యం కొత్తచెరువులో ఇచ్చారు. పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని 1998లో అనుకున్నా. చదువుకుని పైకి వచ్చిన వారు స్కూళ్లకు ఎంతోకొంత చేయూత ఇవ్వాలి. విద్యావ్యవస్థను అద్భుతంగా నిర్వహిస్తున్న మంత్రి లోకేశ్‌కు అభినందనలు. ఎవరినైనా మర్చిపోతాం కానీ, టీచర్లను మరచిపోలేం. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుది. పనుల్లో పడి పిల్లల్ని మర్చిపోతున్నాం. లోకేశ్ చదువుకునే రోజుల్లో ఎప్పుడూ పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేకపోయా. పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి.

విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉటుంది. నేను మహిళా పక్షపాతిని.. ఏ పని చేసినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తాను. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. మగ, ఆడ బిడ్డలను సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం. మీ పిల్లలని ఎక్కడ చదివించుకున్నా నాకు అభ్యంతరం లేదు. మీ పిల్లల

- తరువాయి 2లో..

## మూడవ విడత..
# చందనం సమర్పణ

- గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులతో నిండిపోయిన సింహగిరి
- పలుసేవ కార్యక్రమలు చేపట్టిన స్వచంద సంస్థలు
- భక్తులను దృష్టిలో ఉంచుకుని ఇ.ఓ.త్రినాథరావు పటిష్ట చర్యలు



- వార్త 2లో..



## ఉద్యోగాల పేరుతో..
# మోసం చేసిన ఏజెంట్

- రక్షించాలంటూ పవన్ ను వేడుకున్న ఓ మాతృమూర్తి
- ప్రాణాలతో ఉన్నారో లేదో అంటూ కన్నీటితో నివేదన
- స్పందించిన డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులకు ఫోన్
- వారందర్నీ సురక్షితంగా అక్కడ నుంచి తీసుకువస్తామని హామీ

అమరావతి జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వెలగపూడి ఉద్యోగాల ఆశతో విదేశాలకు వెళ్లి మానవ అక్రమ రవాణా ముఠాల చేతిలో చిక్కుకున్న తమ బిడ్డలను రక్షించాలంటూ ఓ తల్లి పెట్టిన కన్నీళ్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- తరువాయి 2లో..

# మాస్టారుగా మారిన ముఖ్యమంత్రి..

### వనరులు సబ్జెక్టుపై స్టూడెంట్స్?కి రాజకీయ పాఠాలు
### విద్యార్థులతోపాటు బుద్ధిగా పాఠం విన్న మంత్రి లోకేష్
### శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లాలో అపూర్వ సన్నివేశం

సత్యసాయి జిల్లా, జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్టారుగా మారారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ రోజు ఉదయం పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ స్కూల్‌లో చంద్రబాబు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మాస్టారుగా మారి వారికి బోధించారు.





దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు ఈ రోజు ఉదయం పుట్టపర్తికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా కొత్తచెరువు జెడ్పీ స్కూల్ కు వెళ్లారు. సీఎం చంద్రబాబుకు ఎన్సీసీ కేడెట్ లు గౌరవ వందనం సమర్పించి స్వాగతించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో చంద్రబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చిత్రించిన తల్లికి వందనం పోస్టర్లు, కళారూపాలను మంత్రి నారా లోకేశ్ తో కలిసి తిలకించారు. అనంతరం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా స్కూలు క్యాంపస్ ను పరిశీలించిన చంద్రబాబు.. క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు సీఎం చంద్రబాబు కొద్దిసేపు పాఠాలు బోధించారు. విద్యార్థుల

- తరువాయి 2లో..

# రోడ్డెక్కే ప్రతి రైతు రౌడీనా?
## వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్న

అమరావతి జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తమకు న్యాయం, గిట్టుబాటు ధర కావాలని అడిగే ప్రతి రైతునీ రౌడీగా ప్రచారం చేయడం అన్యాయమని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. రైతులకు ఏ సమస్యా లేదనే విధంగా ప్రభుత్వం ప్రచారం చేయడం, ప్రశ్నించిన వారందరూ అసాంఘికశక్తులన్ని చెప్పడం ఏం విధానమని ప్రశ్నించారు. కర్నాటకలో కిలో 14 చొప్పున కొంటుంటే కిలోకు రూ.4 పెట్టి కొంటామని ఎందుకు ప్రకటన చేశారు? కిలోకు కనీసం రూ.8 వెచ్చించైనా కొనాలని ఆదేశాలు ఎందుకు ఇచ్చారో రైతులకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. కిలో రూ.16 పెట్టి కొనుగోలు చేస్తామని, ఎన్‌డిఏలో ఉన్న జెడిఎస్ నాయకులు కుమారస్వామికి కేంద్రం లేఖ రాసిందని తెలిపారు బంగారుపాళ్యంలో తాను పర్యటిస్తున్నానని తెలియగానే అచ్చెన్నాయుడును ఎందుకు ఢిల్లీకి పంపారో ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. దాని అర్థం రైతులు నష్టపోతున్నట్లేనని, ఒకవైపు నష్టం జరుగుతుందని అంగీకరిస్తూనే, నష్టాన్ని ఎత్తిచూపితే విమర్శించడం ఏమిటని తెలిపారు. 2.2 లక్షల ఎకరాల్లో 76 వేల రైతుల కుటుంబాల సమస్యని, దాన్ని అడగడంలో తప్పేమిటో చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో వరి, మిరప, పత్తి, జన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజన్న, సజ్జ, రాగులు,

- తరువాయి 2లో..



## పాఠశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు
# భాగస్వాములు కావాలి! : మంత్రి లోకేష్

సత్యసాయి జిల్లా, జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విజయం వెనక ఒక టీచర్ ఉంటారు. బ్లాక్ బోర్డ్ మీద చాక్ పీస్ తో అక్షరాలు రాసి ఛాంపియన్స్ ని తయారు చేస్తారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చదువుతో పాటు జీవిత పాఠాలు నేర్పుతారు. స్టూడెంట్ ర్యాంక్ కొడితే టీచర్ కి ఆనందం, స్టూడెంట్ కి ఉద్యోగం వస్తే టీచర్ కి పండగ. అందుకే మనం ఎంత ఎత్తుకి ఎదిగిన మనకి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, మనం చదువుకున్న స్కూల్ ని జీవితాంతం మర్చిపోకూడదు. కొత్తచెరువు గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. జిల్లానే కాదు మన గ్రామానికి ప్రత్యేకత ఉంది. ఎన్టీఆర్ ను బర్తరఫ్ చేస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి ఇద్దరు పోరాడి ప్రాణాలు కోల్పోయారు.

**త్వరలోనే కొత్త టీచర్ల నియామకం**

నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా కెజి నుంచి పిజివరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం. గతంలో కేవలం 1200 మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలు ఉండగా, ఇప్పుడు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా 9,600 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటుచేశాం. బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొందించాం. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లలో ?10 వేల కోట్లు జమచేశాం. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యాలను పెంచడమే లక్ష్యంగా చేసుకుని మేము %ూజూూ% (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర



మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టాం. దేశంలోనే అతిపెద్ద నియామకాలలో ఒకటైన మెగా డిఎస్సీని విజయవంతంగా నిర్వహించాం. ఆగస్టు నెలాఖరులోగా 16,347మందికి నియామక ఉత్తర్వులు అందజేయ బోతున్నాం.

**పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య**

పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని మేము బలంగా నమ్ముతున్నాం. జ్ఞానం అంతిమ లక్ష్యం స్వేచ్ఛ సంస్కృతి అంతిమ లక్ష్యం పరిపూర్ణత జ్ఞానం అంతిమ లక్ష్యం ప్రేమ విద్య అంతిమ లక్ష్యం, ఇది చెప్పింది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. గురుపౌర్ణమి రోజు భగవాన్ శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఈ మెగా పిటిఎం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా జీవితంలో

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# వివేచన అవసరమైన కాలమిది!

రాష్ట్ర విభజన జరిగిన గత పదేళ్ళలో రెండు ప్రధాన పార్టీల చెరొక ఐదేళ్ల పాలన తర్వాత, మళ్ళీ బాబు పాలన అంటే, జగన్ సెట్ చేసి వెళ్ళిన వృత్తం పైన బాబు తన చతు రస్రం అయినా ఉంచాలి, లేదు జగన్ చతురస్రం మీద బాబు తన వృత్తం అయినా ఉంచాలి. కానీ ఇద్దరివీ కలవని మార్గాలు అన్నట్టుగా పరిస్థితి తయారైంది. అందుకే ఈ సారూప్యతను ఎన్నిసార్లు ఎటు తిప్పి చూసినా వాటి అంచులు బయటకు ఉంటున్నాయి.

నిజానికి ఈ ఇద్దరివీ రెండు వేర్వేరు 'పబ్లిక్ పాలసీలు'. పదేళ్లనాడు బాబు తనకు తాను పనిమాలా తెచ్చిపెట్టుకున్న సంకటం %–% 'అమరావతి' వీటికి అదనం. వైఎస్సార్‌సీపీ అనే ఒక యువ రాజకీయ పార్టీ వచ్చి, అది తన తొలి ఐదేళ్ల పాలనలో వేసిన 'రన్ వే' మీద టీడీపీ విమానం 'టేకాఫ్' అంటే, అందుకు బాబు నలభై ఏళ్ల అను భవం చాలడం లేదు. జగన్ ఇంజినీరింగ్ మారడంతో భవన నిర్మాణం కూడా మారింది.

దేశంలో ఆర్థిక సంస్కరణలు 1991లో మొదలైతే, ఆ తర్వాత మూడేళ్లకే రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చింది. తిరిగి 2004లో వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి డా" వైఎస్ రాజశేఖర రెడ్డి 'సంస్కరణల కాలం' సాగుబడి సమస్యల పరిశీలన బాధ్యతలను తాను మీద వేసుకోకుండా దాన్ని జేఎన్‌యూ ఎకనా మిక్స్ ప్రొఫెసర్ డా" జయతీ ఘోష్‌కు అప్పగించారు. ఆమె ఇచ్చిన 'రిపోర్ట్'ను ప్రభుత్వ వ్యవసాయ విధా నంగా అమలు చేశారు. దాపరికం లేదు. నిపుణుల నైపుణ్యం వాడుకోవలసిన విధానమది.

ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక మేధోమథనం ఇంకా చాలా పెద్ద స్థాయిలో జరగాల్సింది. ఖైరతాబాద్ గవర్నర్ బంగళా పక్కనున్న ప్రతిష్టాత్మక పరిశోధన శిక్షణా సంస్థ 'అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ' (ఆస్కీ) వంటి సంస్థను ఏపీ ప్రభుత్వానికి ఒక 'రోడ్ మ్యాప్' ఇవ్వ మని అడిగి ఉండాల్సింది. అది 46 దేశాలకు చెందిన వందకు పైగా సంస్థలకు సేవలు అందిస్తున్న సంగతి గమనార్హం. దాని సహాయం తీసుకోలేదు.

మొదటి ఐదేళ్లు అలా గడిస్తే, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 'నీతి ఆయోగ్ ' పర్యవేక్షణలో 2030 లక్ష్యంగా 'యూఎన్‌డీపీ' జారీ చేసిన%–% 'సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్' ప్రాతిపదికన తన 'పబ్లిక్ పాలసీ'ని రూపొందించుకునిబీ 'కోవిడ్' కాలంలో కూడా దాన్ని అమలు చేసింది. వివరం తెలియనివారు దాన్ని 'సంక్షేమం' అన్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన 'చివరి మైలు'కు చేరడానికి అవసరమైన గ్రామ సచివాలయ వ్యవస్థ ఆ కాలంలో ఏర్పాటు అయింది. ఇలా జరిగిన ప్రతిదీ ఒక ప్రభుత్వ చట్రం పరిధిలో జరగడం వల్ల, ప్రభుత్వం మారి ఏడాది గడిచినా గత ప్రభుత్వాన్ని ఇప్పటికీ 'ఫైల్స్'లో తప్పు పట్టలేదు. పార్టీలు వేరైనా రాజ్యాంగం ఒక్కటే అయినప్పుడు, స్థూలంగా దాని పరిధిలో పనిచేయడం అనేది మౌలిక సూత్రం. ఈ ఇరువురి భిన్న వైఖరులు నేర్పుతున్న పాఠాలు ఏమిటో ఇప్పుడు గ్రహించవలసి ఉంది. టీడీపీ 2024 ఎన్నికల వరకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో %–% 'విధ్వంసం' జరిగిందని అనేది. కానీ అది ఎక్కడ జరిగిందో తెలియదు. విధ్వంసాన్ని ఈ ఏడాది కాలంలో ఇది అని విడమర్చి ప్రజలకు చెప్పాలి కదా? వారంటున్న 'విధ్వంసం' వికేంద్రీకరణ అయ్యుండాలి. ఎందుకంటే బాబు అమరావతి కేంద్రంగా నేల తవ్వి పునాదులు వేస్తే, జగన్ గ్రామపాలనకు రాష్ట్ర మంతా పటిష్ఠమైన పునాదులు వేశారు. అందువల్ల అధికారిక అంచెలు (హైరార్కీ) తగ్గాయి. 'ఆన్ లైన్' సౌలభ్యంతో కొన్ని ప్రజా సమస్యలు గ్రామ సచివా లయాల్లోనే పరిష్కారం అయ్యాయి.

ప్రజాప్రతినిధుల వరకు అవి రాలేదు. అన్ని పార్టీల నాయకులు ఈ కొత్త నొప్పిని మౌనంగా భరించారు. కానీ, ప్రభుత్వం మారాక జరిగింది ఏమిటి? బాబు తన ప్రభుత్వంలో దీన్ని మార్చలేదు సరికదా విస్తరించారు. అందుకు ఈ ఏడాది జూన్ 12న కూటమి ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ జారీ చేసిన 'జీవో' 57ని చూడాల్సి ఉంటుంది. ఇది వైసీపీ ప్రభుత్వంలో వెలువడిన జీవో 08. తేదీ: 1.11.'23కి కొనసాగింపు.

అందులో అప్పట్లో గత ప్రభుత్వం 77 'డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్' పోస్టులు కొత్తగా మంజూరు చేసింది. అయితే గత నెలలో ఆ 77 మంది అధికారుల పరిధిలోకి గ్రామ, వార్డు సచివాలయాలను తీసుకువచ్చి, వీరు డివిజన్ స్థాయిలో జరిగే పంచాతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ అభివృద్ధి పనులు పర్యవేక్షించేలా విస్తృతమైన 'జాబ్ చార్ట్'తో ఉత్తర్వులు జారీ చేసింది.

చిత్రంగా ఆ యా కార్యాలయాల పోస్టల్ అడ్రెస్ కూడా ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రమంతా గ్రామ, వార్డు సచివాలయాలతో నిర్మించిన పరిపాలనా పరమైన పునాదులకు ఉన్న విశ్వసనీయత వల్ల, ఇప్పుడు వాటి పైన కొత్తగా కట్టే అదనపు భవంతులకు భద్రత హామీ దొరికింది. పాత జిల్లాలు చిన్నవై పర్యవేక్షణ పెరిగింది. పంచాయతీరాజ్ స్థానిక పరిపాలనా వ్యవస్థలతో వైసీపీ తెచ్చిన సచివాలయ వ్యవస్థ 'ఇంటిగ్రేట్' అయ్యి రెండింటి మధ్య ఒక 'ఆర్గానిక్ లింకు' ఏర్పడింది. పార్టీలు ఏవైనా 'పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్' తీసుకునే విధానపర నిర్ణయాలు ప్రభుత్వ పరిపాలన చట్టపరిధిలో ఉన్నప్పుడు, అది ఎవరి ప్రభుత్వం అనే దానితో పని లేకుండా మొక్కకు అంటు కట్టినట్టుగా రెండూ ఒక్కటిగా ఎదుగుతూ విస్తరిస్తుంది.

## టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం

# కొత్త సంస్కరణలు తీసుకొస్తాం

చదువు బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వ బడుల్లో బాగా చదువు చెప్పరని ఒక అపోహ. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్‌తో గిన్నిస్ రికార్డు నెలకొల్పాం. విద్యార్థుల హాజరును తల్లిదండ్రులు తెలుసుకునేందుకు కొత్తగా యాప్ తెచ్చాం. పిల్లలు స్కూల్‌కు దుమ్మా కొడితే తల్లిదండ్రులకు వెంటనే తెలిసిపోతుంది. పిల్లలకు మంచి యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించలేదు. టీచర్లు లేకుండా విద్యాసంస్కరణలు ఎలా తెచ్చారో జగనే చెప్పాలి. ఆంగ్ల మాధ్యమం పెట్టామంటూ లేనిపోని అపోహలు తీసుకొచ్చారు. టీచర్లను గౌరవప్రదంగా చూస్తాం..కొత్త సంస్కరణలు తీసుకొస్తాం" అని సీఎం అన్నారు.

## ఉద్యోగాల పేరుతో..
## మోసం చేసిన ఏజెంట్

స్పందించారు. బాధితులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, తక్షణ చర్యలకు మార్గం సుగమం చేశారు. విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ పవన్ కల్యాణ్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయిన తన ఇద్దరు కుమారులతో పాటు మరో ఆరుగురు యువకులు మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ఎలాగైనా కాపాడాలని ఆమె కన్నీటితో వేడుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న 8 మంది తెలుగు యువకుల దుస్థితిని వారికి వివరించి, వారిని రక్షించాలని కోరారు. పవన్ చొరవపై కేంద్ర విదేశాంగ శాఖ సానుకూలంగా స్పందించింది. బాధితులను వీలైనంత త్వరగా గుర్తించి, సురక్షితంగా భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చింది.

## మాస్టారుగా మారిన ముఖ్యమంత్రి..

తల్లితండ్రులకు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తూ.. మార్కులు పెంచుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు వివరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహిస్తోంది. వరుసగా రెండో ఏడాది విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని 61 వేల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో 2.28 కోట్ల మంది పాల్గొన్నారు. ఈ వేదిక ద్వారా పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తమ తల్లుల పేరిట విద్యార్థులు మొక్కలు నాటనున్నారు.

### ఉద్యోగంతోపాటు.. రాజకీయాలు అవసరమే

మీలో రాజకీయ నాయకులు అయ్యేది ఎవ్వరు? అని సీఎం ప్రశ్నించగా.. క్లాసులో విద్యార్థులెవరూ చేతులు ఎత్తలేదు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మీరు రాజకీయ నాయకులు కారా. ప్రజా సేవకులు కారా, మీరు ప్రజాప్రతినిధులు కూడా కావాలి. చదువుకున్నోళ్లు అందరూ స్వార్థంతో ఉద్యోగాలు చేస్తే, రాజకీయాలే శాసిస్తాయి. మన జీవితాలను శాసిస్తాయి. అమ్మకు వందనం ఇచ్చాం? మీ మంత్రి ఉన్నాడు. బాగా చదువుకున్నాడు. రాజకీయాల్లోకి వచ్చాడు. మంత్రి అయ్యాడు. అమ్మకు వందనం ఇచ్చాడు. ఇది ప్రభుత్వ విధానం అవునా ? కాదా? .. ఇది ఎలా వచ్చింది? ఆయన ఆలోచన నుంచి వచ్చింది. మీకు టెక్నాలజీ తెచ్చాడు. మీరు స్కూలుకు రాకపోతే పదిన్నరకు మీ అమ్మానాన్నకు మెసేజీ వెళు ుంది. మీరు దుమ్మా కొడతారా? దుమ్మా కొట్టానికి వీలు లేదు. అని వివరించి విద్యార్థులతో గ్రూప్ ఫొటో దిగారు.

### సహజవనరులను సద్వినియోగం చేసుకోవాలి..

అంతకుముందు 8వ తరగతి గదిలోకి రాగానే విద్యార్థులను సీఎం చంద్రబాబు పలకరించారు. మీరు ఎన్నో తరగతి చదువుతున్నారని ప్రశ్నించారు. దీనికి 8వ తరగతి అని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఇక సీఎం టీచర్ పాత్రను ప్రారంభించారు. సోషల్ సైన్సెస్ లో వనరులు పాఠ్యాంశాన్ని ప్రారంభించారు. వనరులు అంటే ఏంటో నిర్వచించారు. ఇందుకు ఓ చిన్న కథను వినిపించారు. మోనా, రాజు ఇంటిని శుభ్రం చేస్తున్నారు, అక్కడ బట్టలు, పాత్రలు, ఆహార ధాన్యాలు,దువ్వెనలు. పుస్తకాలు తేనె ముఖ్యమైనవని ఇవ్వన్నీ వనరులు అని మోనా చెప్పింది. వనరులు అంటే ఏమిటనీ తల్లిని రాజు అడిగారు. వినియోగంలోని వస్తువులన్నీ వనరులని, వనురలన్ని విలువైనవని తల్లి చెప్పిందని సీఎం వివరించారు. ఇలా సాగిన ఈ పాఠంలో సహజ వనరులు, పునరుత్పాదక వనరుల వినియోగం, సంరక్షణ గురించి విద్యార్థులకు సీఎం బోధించారు.

### విద్యార్థులతో కలిసి పాఠం విన్న మంత్రి లోకేష్..

సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే వనరుల సద్వినియోగం అవసరమని విద్యార్థులకు సీఎం చంద్రబాబు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు కూడా ఇతరులు మరోమారు వినియోగించుకునేలా జాగ్రత్తగా వాడాలని సూచించారు. విద్యుత్, నీరు లాంటి వనరుల సద్వినియోగం కూడా సామాజిక బాధ్యత అని చెప్పారు. చదువుతోనే జ్ఞానం పెరుగుతుందని, కొత్త ఆలోచనలు, ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ఇక ఏడో తరగతిలో మార్కుల రిపోర్టును అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏం కావాలని భావిస్తున్నారని ప్రశ్నించారు. ఐఏఎస్‌లు , డాక్టర్లు , పోలీసులు కావాలనుకునే విద్యార్థులు చేతులు పైకి ఎత్తారు. ఈ సందర్భంగా రాజకీయాల్లోకి ఎంతమంది వస్తారని ప్రశ్నించగా ఎవ్వరూ చేతులు పైకి ఎత్తలేదు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందించి అందరూ ఉద్యోగాలే కాదు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులుగానూ మారాలన్నారు. నారా లోకేశ్ బాగా చదువుకుని ఇప్పుడు రాష్ట్రానికి మంత్రి అయ్యారని వెల్లడించారు. ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. విద్యార్థులతోపాటు బల్లపై కూర్చుని సీఎం చెప్పే పాఠాన్ని ఆసక్తిగా విన్నారు.

### పేరెంట్స్ తో మాటా మంతీ..

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లోగోతో రూపొందించిన ఫొటో ఫ్రేమ్‌లో చంద్రబాబు, లోకేశ్ ఫొటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన సీఎంకు ఎన్సీసీ క్యాడెట్‌లు గౌరవ వందనం సమర్పించి స్కూల్లోకి తీసుకుని వచ్చారు. జెడ్పీ పాఠశాల క్యాంపస్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటామంతి నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడంతో పాటు.. మార్కులు పెంచుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని సీఎం ఆకాంక్షించారు. హాజరు, మార్కుల వివరాలను తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## రోడ్డెక్కే ప్రతి రైతు రౌడీనా?

అరటి, ఉల్లి, చినీ, కోకో, పొగాకు చివరకు మామిడి ఏ పంటకూ కనీస గిట్టుబాటు లేదని తెలిపారు. మిర్చి రైతులు ధర కోసం గగ్గోలు పెడితే కేంద్రంతో కొనిపిస్తామని పేర్కొన్నారని, ఒక్క కిలో అయినా కొనలేదని తెలిపారు. రైతు భరోసా ఇవ్వలేదని, ఇన్‌పుట్ సబ్సిడీ విధానాన్ని గాలికి వదిలేశారని, ఉచిత పంటబీమా ఎత్తేశారు, ఆర్‌బికెలు,ఇ- క్రాప్ విధానం, గ్రామంలోనే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సప్లయి చేసే వ్యవస్థను నిర్వీర్యం చేశారని తెలిపారు. ఇప్పటికైనా రైతులను నేరగాళ్లుగా చూపే పనిగాకుండా వారిని ఆదుకునే పనిచేయాలని కోరారు.

### పాలన వదిలేసి రికార్డుల కోసం తాపత్రయం : పుత్తా

కూటమి ప్రభుత్వం పాలన గాలికొదిలేసి రికార్డుల కోసం ప్రయత్నాలు చేస్తోందని వైసిపి అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గురుపూర్ణిమ సందర్భంగా తల్లికి వందనం ఆలోచన లోకేష్ చేశారని చెప్పడం అన్యాయమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అమ్మఒడి ఇస్తున్నారని, దానికి పేరుమార్చి లోకేష్ ఆలోచన నుండి వచ్చిందని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించి గిన్నీస్‌బుక్ రికార్డుల కోసం ప్రయత్నించడం ఏమి పద్ధతని ప్రశ్నించారు. మరిచిపోలేని రోజు ఇది. ఎపి విద్యారంగ చరిత్రలోనే సరికొత్త రికార్డు మన మెగా పిటిఎం 2.0. నేను చదువుకునే రోజుల్లో మా స్కూలులో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగేది. కానీ మా నాన్న బిజీగా ఉండటం వల్ల ఎప్పుడు హాజరయ్యేవారు కాదు. ఎప్పుడూ మా అమ్మే వచ్చేవారు. ఇప్పుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగితే వెళ్లడానికి నాకు కుదరడం లేదు, బ్రాహ్మణి వెళుతుంది. కానీ ఈ రోజు మా నాన్న, నేను ఇద్దరం లక్షల మంది పిల్లలు హాజరైన మెగా పిటిఎం 2.0కి వచ్చాం.

### నాణ్యమైన విద్య అందిస్తున్నాం

మాతృ దేవో భవ%ొ% అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు%ొ% కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ. ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం. అందుకే ముఖ్యమంత్రి కేవలం డబ్బులు ఇవ్వడం కాదు, గౌరవం నిలపాలని చెప్పారు. అమ్మను గుండెల్లో పెట్టుకొని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనే ఉంది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని చెప్పారు. అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షఉలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షఉ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు, నాణ్యమైన విద్య అందిస్తున్నాం. చిన్నారులను బాయిలర్ కోళ్లలా కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా అన్నీ నేర్పిస్తున్నాం. పది, ఇంటర్ ఫలితాల్లో మనవాళ్లు అద్భుతమైన ప్రతిభచాటారు, వారికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు కూడా ఇచ్చాం.

### రాజకీయాలకు అతీతంగా విద్య!

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదు. రాజకీయాలు గేటుబయటే, పాఠశాలలో అడుగుపెట్టడానికి లేదు. విద్యావ్యవస్థలో రాజకీయాలు వద్దు%ొ% ఫలితాలపై మాత్రమే దృష్టి పెట్టాలన్నది మా విధానం. గతంలో మాదిరి పార్టీ రంగులు, మా ఫోటోలు విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు, వస్తువులపై ఎక్కడ కనిపించవు. స్కూల్స్ లో విద్యకు సంబంధించిన కార్యక్రమలు తప్ప ఏ ఇతర కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఒకే రోజు మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డు. 2.30 కోట్ల మంది పాల్గొనే అతి పెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ గా రికార్డ్ సృష్టించబోతోంది. ఉపాధ్యాయులు, తల్లి-దండ్రులు, విద్యార్థులను అనుసంధానం చేయడమే ఈ మెగా పిటిఎం లక్ష్యం. మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉంది, దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు, పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యత తీసుకుంటా.

### తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి

ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి-దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేశారా,లేదా అనేది గమనించాలి. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని తెలియజేసే హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్నాం. ఈ కార్యక్రమములో తల్లి-దండ్రుల నుండి అభిప్రాయాన్ని తీసుకుంటాం. ప్రధాని నరేంద్ర మోడీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని) పిలుపునిచ్చారు, నాకు అన్న సమానమైన పవనన్న కోటిమొక్కలు నాటాలని సవాల్ విసిరారు. ఆయన సవాలు నేను స్వీకరిస్తున్నా. ఒక విద్యాశాఖ ద్వారానే కోటిమొక్కలు నాటే బాధ్యత స్వీకరిస్తాం. గ్రీన్ పాస్ పోర్టులో మూడేళ్లపాటు మొక్క పరిరక్షణ వివరాలు పొందుపరుస్తాం. బాధ్యత పెంచేందుకే పిల్లలకు గ్రీన్ పాస్ పోర్టులు ఇస్తున్నాం. ఈ కార్యక్రమం లో భాగంగా సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నాం.

### కష్టమైన మార్గాన్నే ఎంచుకోండి

జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచుకోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదు. నాకు విద్యాశాఖ కేటాయిస్తున్నారనే వార్త రాగానే చాలా మంది శ్రేయోభిలాషులు ఫోన్ చేసి, ఆశాఖ తీసుకోవద్దని సలహా ఇచ్చారు. రోజూ తలనొప్పులతో కూడిన సంక్లిష్టమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పారు. కానీ నేను ఎప్పుడూ సవాళ్లను ఇష్టపడతాను. నేను తొలిసారి పోటీకి ఎంచుకున్న మంగళగిరిలో టీడీపీ అంతకుముందు 37 సంవత్సరాలుగా గెలవలేదు. మొదటి ప్రయత్నంలో నేను ఓడిపోయాను, అయినప్పటికీ నేను అయిదేళ్లు ప్రజలకు సేవచేస్తూనే ఉన్నాను. ఫలితంగా గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నేను రాష్ట్రంలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచాను. విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలు తెచ్చాం.

### విద్యాశాఖను సవాలుగా స్వీకరించా!

ఇప్పుడు విద్యాశాఖ నా ముందున్న పెద్ద సవాలు. గత ఏడాది కాలంగా నేను ఈ శాఖలో నెలకొన్న ప్రాథమిక అంశాలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాను. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు కూడా సరిగాలేవు. విద్యా మంత్రిగా నా ప్రయాణం అక్కడ నుంచే ప్రారంభమైంది. కెజి నుంచి పిజివరకు విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గతంలో చిక్కీల నుండి గుడ్లు, యూనిఫాంలు, పాఠశాల గోడల వరకు ప్రతిదీ రాజకీయ పార్టీ రంగులు, నాయకుల ఫోటోలతో నిండి ఉండేది. ఇప్పుడు మేము భారతీయ విద్యకు నిజమైన చిహ్నం అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద అధిక-నాణ్యత గల విద్యా కిట్‌లను అందిస్తున్నాము. గతంలో చిక్కీలు, గుడ్లు, మధ్యాహ్నభోజనంలో నాణ్యత లేదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. గత పిటిఎం సందర్భంగా సిఎం సన్నబియ్యంతో భోజనం పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆయన సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్టను అభినందిస్తున్నాను.

### మహిళలను గౌరవించేలా పాఠాలు

మొదటిసారిగా విలువ ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుని సలహాదారుగా నియమించాం. కాలం మారింది, విలువలు పడిపోయయి, విలువలతో కూడిన విద్య అందించాలని చంద్రబాబు చెప్పారు. చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. ఎటువంటి సౌకర్యాలు అవసరం లేదని చెప్పారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో ప్రత్యేకంగా పుస్తకాలు తయారుచేసి అందిస్తున్నాం. సమాజంలో ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయి. మార్పు ఇంటినుంచే మొదలు కావాలి. గాజులు తొడుక్కువా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలు వాడకూడదు. 1,2 తరగతుల టెక్ట్స్ బుక్ లో ఇంటిపనుల బొమ్మలను చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నాం. మార్పు మన మనసు నుంచి, మన ఇంటినుంచి రావాలి. పాఠశాలల్లో విలువలను బోధించడానికి ఆయన ద్వారా ప్రత్యేక పుస్తకాలు, వీడియోలను అభివృద్ధి చేసి అందిస్తున్నాం. తరగతి గది స్థాయి నుండే మహిళల పట్ల గౌరవం పెంపొందించే పాఠ్యాంశాలను పొందుపర్చాం. పాఠశాలల్లో యోగా, క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. ప్రధాని నేతృత్వంలో ఒకేసారి 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి నిర్వహించి రికార్డు సృష్టించాం. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెచ్చి 67,732 మంది ఉపాధ్యాయ బదిలీలు, 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాం.

### విసిలుగా విద్యావేత్తల నియామకం

గత వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని మేం తిరిగి ఇస్తున్నాం. లక్ష మంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు NEET, JEE శిక్షణను అందిస్తున్నాం. విశ్వవిద్యాలయాలకు విసిలుగా రాజకీయాలకు సంబంధంలేని ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన విద్యావేత్తలను నియమిస్తున్నాం. ప్రాజెక్ట్ అక్షర ఆంధ్ర ద్వారా రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యతకు కృషిచేస్తున్నాం. సినిమా ప్రారంభానికి ముందు ముఖేష్ యాడ్ వస్తుంది, డ్రగ్స్ వల్ల అంతకంటే దారుణమైన పరిస్థితి వస్తుంది. చిత్తూరు జిల్లాలో ఓ తల్లి ఆవేదనను యువగళం సందర్భంగా నేరుగా చూశాను. ఆరోజే డ్రగ్స్ పై యుద్ధం ప్రకటించాలని నిర్ణయించుకున్నా. ఒక్క సెకను పొరపాటు చేస్తే తల్లిదండ్రులు ఇబ్బంది పడతారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చేతన్, ఎంపి బికె పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


## మూడవ విడత.. చందనం సమర్పణ



దక్షిణాది రాష్ట్రల ఆరాధ్యదైవమైన శ్రీ వరహలక్ష్మి నృశింహస్వామి ఆలయంలో సింహగిరిపై గురుపౌర్ణమి వేడుకలు ఘణంగా జరిగాయి . గురువారం నాడు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి వేదపారాయాణాలతో, వేదపండితులతో మూడవ విడత చందన సమర్పణ కార్యక్రమాన్ని ఆలయ అధికార్లు ఘణంగా నిర్వహించారు . కొండకిందనుండి లక్షలాది గిరి భక్తులు స్వామిదర్శనానికి రావడంతో సింహగిరి అంతా జనసంద్రంతో నిండిపోయింది . ఈ సందర్భంగా పలు స్వచంద సేవాసంస్థలు ఉచిత మంచినీరు , టి .కాఫీ , పలహారాలు అందజేశారు . పలు సంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ముందస్తు ప్రణాళిక బద్ధంగా లక్షలాది మంది భక్తులకు శీగ్రదర్శనం అయ్యేటట్లు క్యూ లైనులను క్రమబద్దీకరించారు . భక్తులకు ఎటువంటి దుస్సంఘటనలు జరగ కుండా ఆలయ ప్రాంగంణం అంతటా సి.సి.కెమెరాలు ఏర్పాటుచేశారు . అన్నదాన ప్రసాదం విభాగంలో భక్తులకు నిర్విరామంగా అన్నప్రసాదాన్ని అందజేశారు .

## విద్యార్థులలోనైపుణ్యం, సృజనాత్మకతను పెంచేందుకే మెగా పేరెంట్స్ మీటింగ్స్

### -ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ




**రాజానగరం, జూలై 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం నియోజకవర్గం కోరుకొండ సీతానగరం మండలం, రాజానగరం మండలాల్లో జూనియర్ కాలేజీలలోను హై స్కూల్స్ లోను ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ సమావేశాల్లో నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి సృజనాత్మకత పెంచడానికి విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు జమ చేశారని అన్నారు. అలాగే పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు కనబరిచిన వారిని గుర్తించి సైనింగ్ అవార్డులు పేరిట సత్కరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల కన్వీనర్ అడ్డాల శ్రీను, అధ్యక్షులు బదిరెడ్డి దొర, జనవాణి ఇంచార్జ్ ముక్కా రాంబాబు, కర్రి దొరబాబు, యర్రంశెట్టి పోలరావు, దేవన దుర్గారావు, తన్నీరు తాతాజీ, చదువు ముక్తేశ్వరరావు, వాకపల్లి రాజు, పి. డి. వి. ప్రసాద్, మట్ట నాగేశ్వరరావు, ప్రగడ దుర్గారావు, చిక్కిరెడ్డి దొర, నారిపిరెడ్డి మంగతాయారు, కర్రి గణేష్ ఎన్డీఏ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమరస త సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలవికాస కేంద్రాలు



**టీ.నర్సాపురం, జులై 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):** గురు పూర్ణిమ సందర్భంగా సమరస్త సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల బాలవికాస కేంద్రాలను పునః ప్రారంభించారు. టీ. నర్సాపురం మండలంలో బండి వారి గూడెం పంచాయతీ నాయకులగూడెం గ్రామంలో బాలవికాస కేంద్రాన్ని పునః ప్రారంభించిన అనంతరం చింతలపూడి సమరసత ఖండ కన్వీనర్ ఎంవి.నాగేశ్వరరావు మాట్లాడారు. బాలవికాస్ కేంద్రాలు అనేకం సమస్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడపటం ఆనందాన్ని ఇస్తుందన్నారు విద్యార్థులకు జ్ఞానం ఇవ్వటం అనేది గొప్ప విషమన్నారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమరసత టీ. నర్సాపురం మండల శాఖసహా కన్వీనర్ పూర్ణ, చింతలపూడి సమరసత సహ కన్వీనర్ నరసింహారావు, అడపా ముత్యాలరావు, నాయకులగూడెం రామాలయ పూజారి రాముడు, బాలవికాస ఆచార్యులు, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే వర్ధంతి



**టీ.నర్సాపురం, జులై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** లూయిస్ కెమెరా సృష్టి కర్త డాగురే ఫోటో వీడియో గ్రాఫర్లు అధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ వాసు, వైస్ ప్రెసిడెంట్ మహరాజ్, సెక్రటరీ ప్రసాద్గౌరవ, అద్యక్షులు చందు మహేష్, ఈశ్వర్, రవి వర్మ తడితరులు పాల్గొన్నారు.

## అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,



**అమలాపురం , జులై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** అమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడు స్వామి నాయుడు తదితరులు.

## బండారులంక గ్రామంలోని పలు రోడ్లకు శంకుస్థాపనాలు చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం,జూలై 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):** బండారులంక గ్రామంలోని పలు రోడ్లకు శంకుస్థాపనాలు చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ %ఓజ్ఞ% శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ %ఎజూజూ% బొర్రా ఈశ్వరరావు, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార, గ్రామకమిటీ అధ్యక్ష్యుల పిచ్చుక శ్యామ్, చింతా శంకరమూర్తిగారు, సర్పంచ్ శ్రీమతి పెనుమాల సునీత ఏడుకొండలు, మాడ మాధవి, యాళ్ల సుబ్బలక్ష్మి, ఆసాపు చిన్ని, గోసంగి సూర్యనారాయణ, బండి సుబ్బారావు, బొక్క సారధి, కండిబోయిన సూర్య, కడలి వెంకటేశ్వరరావు, కోళ్ల అంబెద్కర్, ఉందుర్తి జీవరత్నం, కొల్లి చిన్న, కాశీన బాబీ, బళ్ళ వెంకటేశ్వరరావు, కొండా శ్రీను, కంఠంశెట్టి రమేష్, గుత్తుల బి ఆర్, ఇనుమర్తి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు





## కూటమితో విద్యార్థుల బంగారు భవితకు బాటలు





**అమలాపురం,జులై 10 (తెలుగురాష్ట్రం విలేఖరి):** గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దిశానిర్దేశంలో, విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా PTM 2.0 సమావేశాల్లో భాగంగా బండారులంక ZP హైస్కూల్, అమలాపురం పట్టణంలోని ప్రభుత్వ మున్సిపల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలకు వెళ్లి పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.అనంతరం విధ్యార్థులు వారి తల్లితండ్రులతో మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి తల్లికి వందనం పథకం గూర్చి వివరించి, పాఠశాలలు, కళాశాలకు అవసరమైన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర



టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ zptc శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ mpp బొర్రా ఈశ్వరరావు, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార, గ్రామకమిటీ అధ్యక్ష్యుల పిచ్చుక శ్యామ్, చింతా శంకరమూర్తిగారు, సర్పంచ్ శ్రీమతి పెనుమాల సునీత ఏడుకొండలు, మాడ మాధవి, యాళ్ల సుబ్బలక్ష్మి, ఆసాపు చిన్ని, గోసంగి సూర్యనారాయణ, బండి సుబ్బారావు, బొక్క సారధి, కండిబోయిన సూర్య, కడలి వెంకటేశ్వరరావు, కోళ్ల అంబెద్కర్, ఉందుర్తి జీవరత్నం, కొల్లి చిన్న, కాశీన బాబీ, బళ్ళ వెంకటేశ్వరరావు, కొండా శ్రీను, కంఠంశెట్టి రమేష్, గుత్తుల బి ఆర్, ఇనుమర్తి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు





## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం , జులై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, బొర్రా ఈశ్వరరావు, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార, గ్రామకమిటీ అధ్యక్ష్యుల పిచ్చుక శ్యామ్, చింతా శంకరమూర్తిగారు, సర్పంచ్ శ్రీమతి పెనుమాల సునీత ఏడుకొండలు, మాడ మాధవి, యాళ్ల సుబ్బలక్ష్మి, ఆసాపు చిన్ని, గోసంగి సూర్యనారాయణ, బండి సుబ్బారావు, బొక్క సారధి, కండిబోయిన సూర్య, కడలి వెంకటేశ్వరరావు, కోళ్ల అంబెద్కర్, ఉందుర్తి జీవరత్నం, కొల్లి చిన్న, కాశీన బాబీ, బళ్ళ వెంకటేశ్వరరావు, కొండా శ్రీను, కంఠంశెట్టి రమేష్, గుత్తుల బి ఆర్, ఇనుమర్తి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శుక్రవారం 11 జులై 2025

# సుపరిపాలన తొలిఅడుగు : ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు





**అల్లవరం జులై 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అల్లవరం మండలం, బెండమూర్లంక గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, అల్లవరం చైర్మన్ దాట్ల గోపిరాజు, పచ్చిమాల ఏడుకొండలు, యాళ్ళ కాసుబాబు, యాళ్ళ బ్రహ్మానందం, గుర్రం నాగేశ్వరరావు యాళ్ళ వెంకటేశ్వరావు, G k, గుర్రం బాబు, యాళ్ళ ఈశ్వరరావు కన్వీనర్పినిశెట్టి శ్యామ్, కొల్లు సూర్యనారాయణ కన్వీనర్, వడ్డీ సుభాషిణి, చిట్టూరి నాగరేశ్వరావు కన్వీనర్, పొనమండ శ్రీరామ్మూర్తి కన్వీనర్, వల్లూరి వెంకట్రావు, ముసునూరి ఏడుకొండలు మరియు తదితరులు పాల్గొన్నారు





# అభివృద్ధే కూటమి ప్రధాన ధ్యేయం

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు







**అమలాపురం ,జులై 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అమలాపురం మండలం, బండారులంక గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరిచిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ zptc శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ mpp బొర్రా ఈశ్వరరావు, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార, గ్రామకమిటీ అధ్యక్ష్యుల పిచ్చుక శ్యామ్, చింతా శంకరమూర్తిగారు, సర్పంచ్ శ్రీమతి పెనుమాల సునీత ఏడుకొండలు, మాడ మాధవి, యాళ్ల సుబ్బలక్ష్మి, ఆసాపు చిన్ని, గోసంగి సూర్యనారాయణ, బండి సుబ్బారావు, బొక్క సారధి, కండిబోయిన సూర్య, కడలి వెంకటేశ్వరరావు, కోళ్ల అంబెడ్కర్, ఉందుర్తి జీవరత్నం, కొల్లి చిన్న, కాశీన బాబీ, బళ్ళ వెంకటేశ్వరరావు, కొండా శ్రీను, కంఠంశెట్టి రమేష్, గుత్తుల బి ఆర్, ఇనుమర్తి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉర్దూ పాఠశాలలో

# ఆత్మీయ సమావేశం



**అమలాపురం, జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** అమలాపురం మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ వి. నిర్మల్ కుమార్ గురు పౌర్ణమి పురస్కరించుకుని విశ్రాంతి ఉపాధ్యాయులు యర్రమల్లి పాండురంగారావును సన్మానించారు. విద్యార్థిని, విద్యార్థులకు ముగ్గులు పోటీలు, మ్యూజిక్ చైర్, కోలాటం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు కమిషనర్ నిర్మల్ కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంసాని బుల్లి నానీ, మాజీ కౌన్సిలర్ శ్యామలాదేవి, స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు షేక్ అబ్దుల్ ఖాదర్, ఖాజా బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాన్ బోల్తా 14 ఆవులు మృతి

**అక్రమ రవాణా అరికట్టాలని, చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి డిమాండ్**



**ఏలూరు, జులై 10 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** విశాఖపట్నం నుండి గుంటూరు సంతకు అక్రమంగా తరలిస్తున్న ఆవులతో వెళ్తున్న ఓ వ్యాన్ దెందులూరు మండలం సోమవరపుపాడు పంచాయతీ పరిధిలోని ఆశ్రమం హాస్పిటల్స్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడటంతో 30 ఆవులకు గాను 14 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనా స్థలానికి బీజేపీ నేతలు, హిందూ సంఘాల ప్రతినిధులుసమాచారం అందుకున్న వెంటనే ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, పలు హిందూ సంఘాల ప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ ఆవులకు పశు వైద్యుల చేత చికిత్స చేయించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గారపాటి చౌదరి డిమాండ్ చేశారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు హైవేపై తక్షణమే చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమ రవాణా నుండి ఆవులను రక్షించినప్పటికీ సరైన గోశాల లేదని విహెచ్‌పి నాయకులు గారపాటి చౌదరి దృష్టికి తీసుకురాగా, పది ఎకరాలు లీజుకు తీసుకొని గోశాల ఏర్పాటు చేస్తే లీజు మొత్తం తపన ఫౌండేషన్ నుంచి తాను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని దెందులూరు ఎస్సైకి ఆయన ఫోన్‌లో సూచించారు. మృతి చెందిన 14 ఆవులకు సాంప్రదాయబద్ధంగా ఖననం నిర్వహించారు. ఈ సంఘటనపై సీఐ రాజశేఖర్, దెందులూరు ఎస్సై శివాజీలు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హామీ ఇచ్చారు. మిగిలిన పశువులను దగ్గరలోని గోశాలకు తరలించడం జరుగుతుందని, ఆవులను తరలించే వారితో పాటు వాహన డ్రైవర్, సంత నిర్వాహకులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య, మేడిచర్ల కృష్ణ, పనింగపల్లి కృష్ణ, శేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చంద్రన్న పాలనలో పరవళ్లు తొక్కుతున్న అభివృద్ధి, సంక్షేమం

## -టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు









**అమలాపురం, జులై 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అమలాపురం 4వ వార్డులో రమణబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో తిరోగమనం పాలయ్యిందని, రూ. 10.5 లక్షల కోట్ల మేరకు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే వృద్ధులకు పెన్షన్ రూ. 3 వేల నుండి రూ. 4 వేలకు పెంచారని రమణబాబు తెలిపారు. తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ. 15 వేలు అందించామని చెప్పారు. మహిళలకు దీపం -2 పథకం వెంటనే అమలు చేశామని చెప్పారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్ పథకం అమలులోకి వస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రమణబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెలుగుదేశం మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, అమలాపురం పట్టణ టీడీపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్ర బోస్, కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, టీడీపి నాయకులు నల్లా స్వామి, ఆశెట్టి ఆదిబాబు, దేశినీడి శ్రీనివాస్ రావు, దున్నాల బాబీ, గంధం శ్రీను, నల్లా సుబ్బారావు. సాధనాల సురేష్,మామిడిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.














# తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**వి ఆర్ పురం, జులై 10 (తెలుగురాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సాయి రమణ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయత సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పిటిఎం 2.0 ) తల్లిదండ్రులు, అధ్యాపకులు కళాశాలల మధ్య ఒక దృఢమైన బంధం ఏర్పడుతుందని ఉద్దేశించి కీలకమైన కార్యక్రమం. తల్లిదండ్రులు తమ పిల్లల విద్య పరంగా, పరివర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారు, సమాజ అంశాల పట్ల ఎలాంటి అవగాహనా కలిగి ఉన్నారో తెలుస్తకోవడంతోపాటు, అర్ధం చేస్తకోవడానికి ఉపయోగపడుతంద్ధ. విద్యార్థుల ప్రయోజనాలకోసం అధ్యాపకులు, తల్లిదండ్రులు నుంచి ఎలాంటి సహకారంకోరుకుంటున్నారు.పరస్పరం తెలుసుకొనందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు పోటీ పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ఇచ్చిన పుస్తకములు అన్ని పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందజేశాము రెండవ సంవత్సర విద్యార్థుల ప్రగతి నివేదికను ప్రోగ్రెస్ కార్డులో తెలియపరిచాము అన్నారు. ఇంతకుముందు సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థులు ఎక్కువ స్థాయిలో అడ్మిషన్లు అయినట్లు తెలియపరిచారు. అనంతరం జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశం తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య పిల్లలు నడవడికను తెలుసుకోవడానికి ప్రభుత్వం చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన తెలియజేశారు పిల్లలు మన తరగతి ఆస్తి వారి భవిష్యత్తును మనం చిన్న వయసులోనే మంచి ఆలోచనలతో బాటలు వేసినట్లయితే రాబోయే కాలంలో మంచి భవిష్యత్తుని ఇచ్చిన మారవుతామని తెలియజేశారు, ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలులోనికి రాగానే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి పాఠశాలలో మునుపటి కాలంలో లేని విధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ప్రాక్టికల్ నోటీసులు ఉన్నత ప్రవేశాలకు మెటీరియల్ ప్రభుత్వం ద్వారానే ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని, తల్లికి వందనం కార్యక్రమం తో విద్యార్థుల తల్లి ఎకౌంట్లో 13 వేల రూపాయలు జమ చేయడం విద్యార్థులకు ఇంతకుముందు కంటే మధ్యాహ్న భోజనం మెరుగైన విధంగా సన్న బియ్యంతో భోజనం ఏర్పాటు చేశారని ఇంకా రాబోయే కాలంలో విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భావితరాలకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని సగర్వంగా తెలియజేశారు , కార్యక్రమం అనంతరం పిల్లల తల్లిదండ్రులకు పూలతో పాదాభివందనం చేయించి విద్యార్థులకు తల్లిదండ్రుల యొక్క గొప్పతనాన్ని వివరించారు,ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు సర్పంచ్ సోడే నరసమ్మ, కళాశాల సీనియర్ అసిస్టెంట్ యం చినబాబు, కాంట్రాక్ట్ లెక్చరర్ తెలుగు శివప్రసాద్, అతిథి అధ్యాపకులు ఎం సత్యనారాయణ, వి లక్ష్మయ్య, మురళీదొర ,ఏగులయ్య నరసింహారావు, జి శివ, నైట్ వాచ్మెన్ బాలు తదితరులు పాల్గొన్నారు.





## గురుపూర్ణిమ వేడుకల్లో యోగాసనాలు



**రాజమహేంద్రవరం, జూలై 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గురు పౌర్ణమి సందర్భంగా కోటిలింగాల ఘాటులో దానవాయిపేట గాంధీ పార్కు యోగ మిత్ర మండలి గురువు సూరపురెడ్డి తాతారావు ఆధ్వర్యంలో యోగ సభ్యులతో ఓంకార ప్రార్థనతో మొదలుపెట్టి వామప్ ఎక్సర్సైజులు సూర్య నమస్కారములు కూర్చుని చేసే ఆసనాలు నిలబడి చేసే ఆసనాలు కపాలబాతి ప్రాణాయామ అనులోమా విలోమా ప్రణాయమ బ్రమరినాది ప్రణయమా ధ్యానము చప్పట్లు జనగణమన గీతంతో ముగించారు. ఈ సందర్భంగా యోగ సభ్యులు గీసాల బాపూజీ, రొక్కం గోపి, బో ల్ల పెద్ద సత్తిబాబు, జి ఎస్ ఎన్ రామానాయుడు, కే శ్రీనివాస్ పాపారావు, ఆదిరెడ్డి రామకృష్ణ, సంతోష్ కుమార్, స్వామి, బాబాయ్ సూరిబాబు, పట్నాల రాము, పామర్తి గోపాలరావు, ఈశ్వరి, కళ్యాణి, వరలక్ష్మి, పద్మ, హేమ, శ్రీ సురేఖ, సత్య కళ, ఉషారాణి, బేబీ భేరి రత్నాంబ, అవనిజ, రత్నకుమారి హాజరై గురు పూర్ణిమ సందర్భముగా శివాలయంలో శివుని దర్శించుకున్నారు.

## విద్యాలయాల వద్ద పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

**-తనిఖీలు నిర్వహించిన సీఐ కన్నపురాజు, ఎస్ ఐ అప్పలరాజు**



**ఎటపాక, జూలై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ లో భాగంగా పోలీసులు నెల్లిపాక నల్లకుంట గ్రామంలో హైస్కూల్, ఎలిమెంట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో సుమారు 100 మీటర్లు దూరంలో గల పాన్ షాపులు కిరాణా షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు మేరకు ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కన్నపరాజు పర్యవేక్షణలో ఎస్ఐ జి. అప్పలరాజు ఆధ్వర్యంలో ఎవరైనా సిగరెట్ గుట్కా పాన్ మసాలా వంటి టొబోకో ప్రొడక్షన్ మాదక ద్రవ్యాలు గాని లిక్కర్ గాని ఏమైనా స్కూల్ పరిసర ప్రాంతాల్లో విద్యార్థుల కు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలలో పోలీసులు ఉన్నారని ధైర్యం పెంచడానికి చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడేవారికి భయం పెంచే విధంగా పోలీసుల కార్యక్రమలు ఉంటాయన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతయని తెలిపారు. యువత మత్తు పదార్ధాలకి దూరంగా ఉండాలని గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని చుట్టూపక్కల ప్రాంతాలలో ఏక్కడైనా గంజాయి ఇతర మత్తు పాదార్థలు విక్రయిస్తూనట్లైలైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ తనిఖీలలో ఎస్ఐ అప్పలరాజు, కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**చింతూరు, జులై 10(తెలుగు రాష్ట్రం విలేకరి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు నందు మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు బ్యాండు మేళాలతో పుష్ప గుచ్చాలు అందజేసి ఆహ్వానం పలికారు. వారికి క్రీడా పోటీలు తల్లులకు రంగోలి తండ్రులకు తగ్ ఆఫ్ వార్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఎస్పీ పంకజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పెంటమ్మ, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ వెంకటేశ్వర్లు, సీఐ దుర్గాప్రసాద్, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ ఆకుల వర నాగేంద్ర ప్రసాద్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, దాతలు పాల్గొన్నారు.

## ఔనండి.... మీరు చూస్తున్నది రహదారే....!



**వి ఆర్ పురం, జులై 10(తెలుగు రాష్టం విలేఖరి):** ఔనండి... మీరు చూస్తున్నది రహదారే.. ఈ దృశ్యం ఎక్కడో కాదు రేఖపల్లి ప్రధాన రహదారి, పాపికొండల పర్యటకానికి వెళ్లడానికి అలాగే మండల పరిధిలోని అన్ని శాఖల మండల కార్యాలయాలకు వెళ్లడానికి ప్రధాన రహదారి ఇదే. ఈ దారి లో నీరు చేరి దారి మొత్తం గుంతల మయంగా మారి హస్తవ్యస్తంగా తయారయింది. వరదల సమయం వచ్చింది ఇప్పుడు ఈ రోడ్డు ద్వారానే రీహబిటేషన్ సెంటర్లకు వెళ్లడానికి ఉపయోగపడుతుంది. అసలు ఈ దారి మినహా మారో మార్గమే లేదు. గతంలో ఇక్కడ పడిన వర్షపు నీరు పల్లపు ప్రాంతానికి వెళ్లేవి రోడ్లో ఇరువైపులా పట్టి చేరడంతో రోడ్డు ఎత్తు, పల్లాలు గా ఏర్పడంతో నీరు ఇక్కడ నిలుస్తున్నాయి. అటుగా వచ్చే వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ మార్గానికి గుంతలు పూడ్చి నీరు ఆగకుండా చేస్తే వాహన చోదకులకు ప్రమాదాలు జరగకుండా అలాగే పాదచారులకు ఇబ్బంది కలుగకుండా ఉంటుంది. అధికారులు ఒకసారి ఇటువైపు చూడండి.....సార్

## మునుపెన్నడూ లేని విధంగా ఉత్సాహంగా పేరెంట్స్ డే




**పోలవరం, జూలై10(తెలుగు రాష్ట్రం విలేకరి):** మునుపెన్నడూ లేని విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ఇతర ప్రాథమిక పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు పట్టిసీమ జెడ్పీ హైస్కూలు, కొత్తపట్టిసీమ హైస్కూలు, గూటాల జడ్పీ హైస్కూలు,ఎల్లండీపేట, చేగొండపల్లి ఇటుకలకోట హైస్కూళ్ళలో,ల్ ఇతర ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప ఎం పిడిఒ చెరుకూరి శ్రీనివాస్ బాబు తహశీల్దారు సాయిరాజు తదితరులు పాల్గొని విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలు తల్లిదండ్రుల సమస్యలు తెలుసుకుని తమ పిల్లల చదువులు భవిష్యత్ పట్ల ఏ విధంగా ప్రణాళికాబద్ధంగా నడుచుకోవాలి అనే విషయాలపై పలు సూచనలు చేశారు. విద్యాప్రమాణాలు పెం చడానికి విద్యలో నాణ్యతా ప్రమాణాల గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటే బావుంటుం ది అనే విషయాలపై విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ చెరుకూరి శ్రీనివాస్ బాబు విధ్యార్థులతో మాట్లాడుతూ వారి కోసం వారి తల్లిదం డ్రులు పడుతున్న శ్రమను గుర్తించి ఉత్తమ పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ దంపతులకు సత్కారం



**టీ.నర్సాపురం,జులై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలిసి గుర్వాయిగూడెంలో నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆధ్యాత్మిక గురువులు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆదూరి మధుసూదనరావు దంపతులకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దామిసెట్టి సాయి విశ్వనాథ్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా నాగరాజు దుశ్శాలువాలతో సత్కారం సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి జె.రాంబాబు, డి.కేశవరావు, అడపా వెంకట్రావు, ఎమ్ హరిబాబు, జనసేన సిహ్ నవీన్, పాలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**కాట్రేనికోన,జూలై 10(తెలుగు రాష్ట్రం విలేఖరి):** కాట్రేనికోన మండలంలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయిబాబా ఆలయాలలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొంతికుర్రు సాయి బాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు,అలంకరణలు,అన్న సమారాధన నిర్వహించారు.వేకువ జాము నుండి సాయంత్రం వరకు సాయిబాబాకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.వేట్లపాలెం లో......గౌరుపౌర్ణమి సందర్భంగా కాట్రేనికోన శివారు వేట్లపాలెం రామాలయం లో వేంచేసిన శ్రీ సద్గురు సాయినాథ ఆలయంలో స్వామి వారికి ఆలయ అర్చకులు ఆకొండి అంజి గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్ సంకలనం చేసి రాసిన శ్రీమాలిక,విష్ణు సహస్రనామ, శ్రీ లలిత సహస్ర నామలతో కూడిన సకల దేవత స్తోత్రాల పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్దలు మాట్లాడుతూ ఎంతో విలువైన దేవతా స్తోత్రాల పుస్తకాలను ఉచితంగా అందించిన గురుదేవులు శ్రీ పురాణపండ శ్రీనివాస్ కి ధన్యవాదములు తెలియజేశారు.

## నాణ్యమైన విద్యను అందించాలి

**-ఎమ్మెల్యే రోషన్ కుమార్**



**చింతలపూడి, జూలై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ అన్నారు.చింతలపూడిలో హయ గ్రేవా పాఠశాల, మరియు చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల లో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుని విద్యార్థులకు పాఠశాల పాఠ్యపుస్తకములు బోధనే కాకుండా జనరల్ నాలెడ్జి, మరియు ఉన్నత స్థాయికీ వెళ్ళటానికి బాటలు వేయాలన్నారు.విద్యార్థులకు చదువు. లేకపోతే జీవితం లేదు,విద్యార్థులు ఉన్నత స్థాయికీ ఎదగాలి అంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలు పట్ల బాధ్యతగా ఉండాలని,పాఠశాల కళాశాల నుండి విషయాలు ఎప్పుడుకప్పుడు తెలుసుకోవాలన్నారు.గూడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలుజరుగుతుందని అన్నారు.విద్యార్థుల ఎలా చదువుతున్నారు,పాఠశాల, కళాశాల, హాజరు శాతం పేరెంట్స్ మీటింగ్ ద్వారా తల్లితండ్రులకు తెలుస్తుందని అన్నారు.సమాజంలో విద్యార్థులు ఎలా నడవాలి, ఎటువంటి ప్రవర్తన కలిగి ఉండాలి ఎలా ముందుకు వెళ్లాలి అనేది ఉపాధ్యాయులు తెలియజేయాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి రాష్ట్ర విద్యశాఖ మంత్రి నారా. లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల కు మధ్యాహ్నం డొక్కా సీతమ్మ పథకం ద్వారా సన్న బియ్యం భోజనం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ “మాక్ డ్రిల్”





**వి ఆర్ పురం, జులై 10(తెలుగురాష్ట్రం విలేఖరి):** ప్రతి పౌరుడు వరదల పట్ల అవగాహన కలిగి ఉండాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఎస్సై రిషి ప్రకాష్ అన్నారు. గురువారం వర రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వరదలపై అవగాహన మాకు డ్రిల్ నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ సరస్వతి తెలిపారు. వరద సమయాల్లో అందుబాటులో ఉన్న వస్తువులతో వరద నుండి ఎలా బయటపడాలి అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తగా వరద ప్రభావిత ప్రాంతాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలని పంపి ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు . వరదలకు ముందు అవగాహన సదస్సులు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని ఆది ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోడే నర్సమ్మ , కూటమి నాయకులు ఆచంట శ్రీను, ముత్యాల రామారావు,బొర్రా నరేష్, జనసేన మండల అధ్యక్షులు మూలకాల సాయి కృష్ణ , బీజేపీ నాయకులు రాంబాబు ,తెదేపా నాయకులు బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్ధార్థ, రమేష్,చంద్రశేఖర్, ఆది, సూరి, చక్రపాణి, అంజన్ రావు, రఘు, కళాశాల అధ్యాపకులు అధ్యాపకులు, సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చెయ్యండి

### -ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన అప్పా చైర్మన్ పిల్లా చంద్రం



**కాకినాడ, జూలై 10 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఉమ్మడి జిల్లాల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తుని మండలం మల్లవరంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పా చైర్మన్ డాక్టర్ పిల్లా చంద్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు దొండపాటి విజయసాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పులగల రాము, కమిటీ సభ్యులు చవల పాపారావు, తెరపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు గురుకుల పాఠశాలలకు సన్న బియ్యం ఏర్పాటు చేయడం మంచి శుభ సూచకమని పేద విద్యార్థిని విద్యార్థులకు కాస్మెటిక్ కిట్టు త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలియజేసిందని అని అన్నారు. గురుకుల డిగ్రీ కాలేజీలు కూడా ఏర్పాటు చేయాలని కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు రద్దు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఒకే తరగతికి ఒకే ఫీజు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలు ప్రజల యొక్క రక్తాన్ని జలగల వలె తాగుతున్నారని తెలియజేశారు. ప్రజలకు విద్య వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందించాలని వేరే పథకాలు అవసరం లేదని కులముతో పనిలేకుండా ఎంత చదువుకున్న చదువుకునే అవకాశం ఇవ్వాలని చంద్రం అన్నారు.

## భవిష్యత్తుకు మార్గదర్శకులు విద్యార్థులే

### -ఎమ్మెల్యే శిరీషా దేవి



**రాజవొమ్మంగి, జూలై 10 (తెలుగురాష్ట్రం విలేకరి):** బుధవారం మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0 ఘనంగా నిర్వహించారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ఉన్నత పాఠశాలకు రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందుతుందని కొత్త సంస్కరణలకు ఆయన తెర లేపారని భవిష్యత్తుకు మార్గదర్శకులు విద్యార్థులేనని ఆమె అన్నారు. ఈ మెగా పేరెంట్స్ డే ఈవెంట్ ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సంబంధం మెరుగుపడుతుందని పిల్లల ప్రగతి పై చర్చించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం దీన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మరోవైపు విద్యార్థులు తమ తల్లుల పేరుతో మొక్కలు నాటారు. దీనివల్ల పరిరక్షణ పై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, ఎంఈఓ సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, దంతులూరి శివరామరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు పాల్గొన్నారు.

## లోకేష్ నాయకత్వంలో విద్యారంగానికి పెద్దపీట

### -ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**ఎటపాక, జూలై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** గౌరిదేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముమ్మిడివరం ప్రాథమిక పాఠశాలలో తల్లికి వందనం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా వ్యవస్థను పూర్తి ప్రక్షాళన దిశగా తీసుకెళ్తున్నారని అలాగే విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు అందజేశామన్నారు. విద్యార్థులకు డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రత్యేకంగా సన్నబియ్యం ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందజేస్తున్నామని, ఎన్నికల హామీలో భాగంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువు కుంటే వారి అందరికి 15000 రూపాయలు అందజేశామన్నారు. రెండవ దఫా కూడా బ్యాంకు అకౌంట్లో వేయడం జరిగిందని, గత ప్రభుత్వం గతంలో ఎన్నడూ చూడలేదని భవిష్యత్తులో విద్యార్థుల అభివృద్ధి కోసం విద్యా వ్యవస్థలో ఇంకా అనేక రకాల మార్పులు తీసుకురావడం కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ అనేక సంస్కరణలు తీసుకోని వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీ రాజు హెచ్ఎం శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ గుండె సుధాకర్, ముమ్మిడివరం విద్యా కమిటీ చైర్మన్ గడ్డం నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ముక్కెర భద్రరావు, చంద్రు రాజా, మల్లెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మీడిఎషన్ ఆఫ్ నేషన్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ మురళి గంగాధరరావు



**రంపచోడవరం, జూలై 10(తెలుగు రాష్ట్రం విలేఖరి):** స్టేట్ లెగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధిక సంస్థ ఉత్తర్వుల ప్రకారం రంపచోడవరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ గురువారం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో మీడియేషన్ ఫర ద నేషన్ వన్ వీక్ అవేర్నెస్ క్యాంపెయిన్ ను రంపచోడవరం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం.మురళి గంగాధర రావు మాట్లాడుతూ "మీడిఎషన్ ఆఫ్ నేషన్" అనే నినాదంతో మధ్యవర్తిత్వం ప్రయోజనాలను తెలియజేసే మధ్యవర్తిత్వం పోస్టర్ ను ఈరోజు విడుదల చేశారు. అంతేకాక మధ్యవర్తితో ఉపయోగాలు తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. మధ్యవర్తిత్వం యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ ప్రజలు దానిని వినియోగించుకుని కేసులు పరిష్కారం చేసుకోవాలని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు,బ్యాంకు వారికి ఓరియెంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. ఆర్.ఆర్. భగవాన్,వై. శ్రీనివాసరావు,మీడియేషన్ న్యాయవాది చుక్క సంతోష్ కుమార్ ఎండి.జిలాని,డి. లక్ష్మీనారాయణ,ఎం.రవితేజ,గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని




**కళ్యాణదుర్గం, జులై 10 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణదుర్గం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం 2.0. కు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొనగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అక్కడే మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.90 కోట్ల మంది సమావేశంలో పాల్గొన్నారని. ఇది కూడా ఒక గిన్నిస్ రికార్డు అన్నారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందించడం గొప్ప విషయం. మంత్రి నారా లోకేష్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఎక్కడ కూడా రాజకీయ రంగు పూయకుండా గొప్ప వ్యక్తుల పేరుతో నేడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్లు, డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారని, డీఎస్సీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేశారని, త్వరలోనే ఫలితాలు కూడా రానున్నాయని విద్యార్థులకు మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు గ్రీన్ పాస్ కోర్టులు అందిస్తున్నారని, విద్యార్థులకు వారంలో ఒకరోజు క్రీడలకు కేటాయించారని అందుకోసం ప్రతి పాఠశాలకు రెండు క్రికెట్ కిట్లు ఆగస్టు 15 కి అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో ఎక్కడపడితే అక్కడ భవనాల అర్థాంతరంగా ఆపేశారని పాఠశాలల్లో సరైన టాయిలెట్లు లేకుండా ఉన్నాయని తెలుసుకొని చాలా పాఠశాలల్లో దాతల సహకారంతో నిర్మిస్తున్నామని తెలిపారు. కరణం చిక్కప ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన టాయిలెట్లను ఎమ్మెల్యే పరిశీలించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ పడకుండా అందరికీ మంచి భోజనం అందించాలని భోజన నిర్వాహకులకు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో క్రైస్తవులకు పెద్దపీటపై అవగాహన సదస్సు





**రాజమహేంద్రవరం, జూలై 10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాజమండ్రి అర్బన్, రూరల్, తూర్పు గోదావరి జిల్లా పాస్టర్స్, పాస్టరమ్మల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో క్రైస్తవులకు పెద్దపీటపై అవగాహన సదస్సు స్థానిక లాలాచెరువు రోడ్‌లో ఉన్న శాంతి నిలయం ప్రార్థనా మందిరంలో గురువారం జరిగింది. ప్రోగ్రామ్ చైర్మన్ బిషన్ పొన్నమాటి బాబ్జీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకి టీడీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఈటే స్వామి దాసు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విచ్చేసారు. వారు మాట్లాడుతూ పాస్టర్ల గౌరవ వేతనాలు ఇవ్వడంతో పాటు క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందచేయడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. చర్చిల నిర్మాణంతో పాటు అన్ని మండలాల్లో బరియల్ గ్రౌండ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తుందన్నారు. సిఎం చంద్రబాబు క్రైస్తవుల పక్షపాతి అని అన్నారు. ఏడు నెలల గౌరవ వేతనాన్ని ఒకేసారి విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆదిరెడ్డికి, స్వామి దాసుకి జ్ఞాపిక, దుశ్శాలువాతో చిరు సత్కారం చేసారు. వైస్ ప్రెసిడెంట్ బిషప్ పి.రాజేంద్ర ప్రసాద్, ఆర్థర్ ప్రసాద్, ఎన్.ఆనంద్‌కుమార్, చీరా ప్రకాశం, డానియేల్ విల్సన్, చిత్రా ప్రసాద్, సుందర్రాజు పైడిమళ్ల, టీడీపీ నాయకులు కాశీ నవీన్, మరుకుర్తి రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలరేవు గోసాయి మఠంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**రాజమహేంద్రవరం, జూలై10(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రభుత్వం గురుపౌర్ణమిని పురస్కరించుకుని బ్రహ్మశ్రీ బొండాడ దుర్గా రాజేంద్ర ప్రసాద్ సిద్ధాంతి ఆధ్వర్యంలో స్థానిక పుష్కరాలరేవు శ్రీ గోడాడ గోసాయి వారి మఠంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు ఫణిశర్మ విశేష పూజలు నిర్వహించారు. మఠంలో వేంచేసి ఉన్న ఆంజనేయస్వామికి అభిషేకాలు పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు దేవాదాయ శాఖ ఈవో కృష్ణ శ్రీదేవి మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ పుర ప్రముఖులు అల్లంకి సత్యనారాయణ ప్రభాకరరావు రవి త్రిమూర్తులు రంగా పబ్లిక్ ప్రాసిక్యూటరు ధర్మారావు ఎ.శ్రీనివాస్ అంజం వెంకటేశ్వరరావు సిద్ధాంతి శిష్య బృందం పాల్గొన్నారు. అనంతరం బొండాడ దుర్గా రాజేంద్ర ప్రసాద్ సిద్ధాంతి ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**జగ్గయ్యపేట, జూల్కె 10 (తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణంలో గురు పౌర్ణమి సందర్భంగా గురుదేవులు చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి బ్రాహ్మణ బజార్లోని తన నివాసంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అజ్ఞానమనే చీకటిని తొలిగించే శక్తే గురువు నాలుగు వేదాలు ఉపనిషత్తులు అష్టాదశ పురాణాలు బ్రహ్మ సూత్రాలు మహాభారతం భాగవతం మానవాళికి అందించిన మహోన్నతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహాముని జన్మదినమే గురు పూర్ణిమ గురువు అనుగ్రహం లేనిదే ఇహలోకంలోనైనా పరలోకంలోనైనా సుఖం పొందడం దుర్లభం అని శాస్త్రం బోధిస్తోంది. సనాతన వైదిక ధర్మానికి ఇది ఒక మహాపర్వదినం ప్రకృతి ధర్మానుసారం జరిగే చాతుర్మాస దీక్షలో యతులు పీఠాధిపతులు ఎక్కడకీ వెళ్లకుండా ఒకేచోట ఉండి జ్ఞానబోధన చేస్తుంటారు. ఈ దీక్ష సమయంలో వచ్చే మొదటి పౌర్ణమి గురు పౌర్ణమి. గురు పౌర్ణమి రోజు తమకు సమీపంగా నివసిస్తున్న తపస్సంపన్నులను దర్శించుకొని పూజించి జ్ఞానాన్ని సాధించే ఆచారానికి గురు పౌర్ణమి భూమికగా నిలుస్తుందిని గురుదేవులు భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. ఈ సందర్భంగా గురువర్యుల అనుగ్రహం కోసం భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వారికి తీర్థప్రసాదాలు వితరణ చేసి భక్తులకు ఆశీర్వచనం చేశారు.

## వాల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభం



**జగ్గయ్యపేట, జూల్కె 10 (తెలుగురాష్ట్రం విలేకరి):** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ వాల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో, పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణ చేసే సంప్రదాయం ఈ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకతను ఇస్తుంది. భక్తుల నమ్మకాన్ని, శ్రద్ధను మరింతగా పెంచేలా దేవస్థాన అభివృద్ధికి నేను పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. తిరుమలగిరి పర్వతం ధర్మపథంగా మారే విధంగా అవసరమైన సౌకర్యాలను, మార్గాల అభివృద్ధిని చేయడానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో మన ప్రాంతం శాంతి, ఐక్యత, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పురోహితులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడివైపు ఒక అడుగు



**వి ఆర్ పురం, జులై 10(తెలుగు రాష్టం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా, మండల కేంద్రంలో సున్నం వారి గూడెం బాలురు ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయత సమావేశం 2.0 ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పేరెంట్స్ మీటింగ్ ను విజయవంతంగా జరిపించామనీ తల్లిదండ్రులు చాలా ఉత్సాహంగా ఈ సమావేశానికి హాజరయ్యారని ఆయన తెలియజేశారు. మొదటగా తల్లికి వందనం కార్యక్రమం పూర్తి చేసి, తదుపరి తల్లులకు కుర్చీ ఆట నిర్వహించడం జరిగింది తదుపరి తండ్రులకు టగ్ ఆఫ్ వార్ ఆట నిర్వహించామని తెలిపారు. క్రీడా ముగిసిన తరువాత గెలుపొందిన తల్లి దండ్రులు కు బహుమతి ప్రదానం కార్యక్రమం జరిగిందని ప్రధాన ఉపాధ్యాయులు అన్నారు. గ్రీన్ ప్లాంట్ లో తల్లులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ మెగా పేరెంట్స్ కార్యక్రమం లో హెల్త్ క్యాంపు సిబ్బంది కారం రత్తయ్య, సోయం బజారమ్మ, కోటం భీమమ్మ వారు కార్యక్రమం కి వచ్చిన వారికీ అవసరం అయినా మందులు అందుబాటులో ఉంచారు. తల్లి తండ్రులకు, విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశామని ప్రధాన ఉపాధ్యాయులు బొర్రా రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జల్లి బాబురావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, సచివాలయం సిబ్బంది కుంజా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇది కేవలం హనీమూనే..
# ముందుంది ముసళ్ల పండగ..

## శుభమన్ గిల్‌కు గంగూలి వార్నింగ్

**శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ తొలి టెస్ట్‌లో అదరగొట్టినా, సౌరవ్ గంగూలీ ఇది కేవలం హనీమూన్ పీరియడ్ మాత్రమేనని హెచ్చరించారు. రాబోయే మ్యాచ్‌లలో ఒత్తిడి పెరుగుతుందని, గిల్ ఎలా రాణిస్తాడో చూడాలని గంగూలీ అన్నారు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో శుభమన్ గిల్ అద్భుతంగా ఎగబాకాడు.**





భారత టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ తన కెరీర్‌ను అద్భుతంగా మొదలుపెట్టాడు. తన కెప్టెన్సీలో భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో విజయం సాధించింది. అయితే, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ భారత కెప్టెన్‌ను రాబోయే కష్టాల గురించి ముందుగానే హెచ్చరించారు. భారత జట్టు మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ శుభ్‌మన్ గిల్ ప్రదర్శనను ప్రశంసించారు. అయితే అసలైన కెప్టెన్సీ సవాలు ఒత్తిడి పెరిగినప్పుడు మొదలవుతుందని ఆయన గుర్తు చేశారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "బ్యాటింగ్ చేస్తూ అతని అత్యుత్తమ ప్రదర్శనను నేను ఇప్పటివరకు చూశాను. అతను ఇప్పుడు కెప్టెన్ అయ్యాడు. ఇది హనీమూన్ పీరియడ్. కానీ కాలంతో పాటు అతనిపై ఒత్తిడి పెరుగుతుంది. రాబోయే మూడు టెస్ట్ మ్యాచ్‌లలో ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది" అని అన్నారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతను మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో 146.25 సగటుతో 585 పరుగులు చేశాడు.

ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో గిల్ మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.తన ఈ అద్భుత ప్రదర్శనతో భారత్ ఇంగ్లాండ్‌పై రెండో టెస్ట్‌లో 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అంతకుముందు లీడ్స్‌లో జరిగిన సిరీస్ మొదటి మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 147 పరుగులు చేశాడు. లీడ్స్‌లో భారత్ మొదటి టెస్ట్ మ్యాచ్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది. మూడో టెస్ట్ గురువారం నుంచి లార్డ్స్‌లో ప్రారంభం కానుంది.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో గిల్ దూకుడు సిరీస్‌కు ముందు 24 ఏళ్ల శుభ్‌మన్ గిల్ 23వ స్థానంలో ఉన్నాడు. బుధవారం విడుదలైన ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌ల తాజా ర్యాంకింగ్స్‌లో 15 స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లో అత్యుత్తమ ఆరో ర్యాంకుకు చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో చేసిన 430 పరుగులతో, అతను ఇప్పటివరకు రెండు టెస్టుల్లో మొత్తం 585 పరుగులు చేశాడు. ఇంకా సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. గిల్ కెరీర్‌లో అంతకు ముందు అత్యుత్తమ ర్యాంకింగ్ 14, అది సెప్టెంబర్ 2023లో సాధించాడు.

# నెలలోపే మైదానంలోకి రీ ఎంట్రీ
# ఇవ్వబోతున్న కోహ్లీ, రోహిత్

**బంగ్లాదేశ్ పర్యటన రద్దైన తర్వాత, భారత జట్టు ఆగస్టులో శ్రీలంక పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్న ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి కీలక ఆటగాళ్లు బరిలోకి దిగే అవకాశం ఉంది. షెడ్యూల్, ఇతర వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు.**



భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. అంతా అనుకున్నట్లు జరిగితే వచ్చే నెల టీమిండియా వన్డే, టీ20 సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉండేది. అయితే, అంతర్జాతీయ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ పర్యటనను రద్దు చేస్తున్నట్లు బీసీసీఐ తెలిపింది.తాజా సమాచారం ప్రకారం.. బంగ్లాదేశ్ పర్యటనను వాయిదా వేసిన టీమిండియా వచ్చే నెల శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్‌లు, మూడు టీ20 మ్యాచ్‌లు ఉంటాయి. ఇది నిజమైతే స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ బ్యాట్‌తో చెలరేగడాన్ని అభిమానులు చూడొచ్చు.

ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉండేది. కానీ, బంగ్లాదేశ్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల కారణంగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీంతో ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 2026 వరకు వాయిదా వేశారు. ఇప్పుడు భారత జట్టుకు ఆగస్టులో షెడ్యూల్ ఖాళీగా ఉండటంతో బీసీసీఐ వైట్ బాల్ సిరీస్‌ను నిర్వహించాలని ప్లాన్ చేస్తోంది. అదే సమయంలో, జూలై–ఆగస్టులో జరగాల్సిన శ్రీలంక ప్రీమియర్ లీగ్ కూడా వాయిదా పడింది. దీంతో శ్రీలంకకు కూడా ఆగస్టు షెడ్యూల్ ఖాళీగా ఉంది. వన్డే, టీ20 సిరీస్‌ల కోసం ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.

కాబట్టి భారత్ శ్రీలంక పర్యటనకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారత్–శ్రీలంక సిరీస్ ఎప్పుడు జరుగుతుంది? భారత్–శ్రీలంక సిరీస్ తేదీలు అయితే ఇంకా ఖరారు కాలేదు. అయితే, ఆగస్టు 29 నుంచి జింబాబ్వే పర్యటనకు శ్రీలంక వెళ్లాల్సి ఉన్నందున, ఆగస్టు మధ్యలో ఈ సిరీస్‌ను నిర్వహించవచ్చని అంచనా వేస్తున్నారు. భారత్, శ్రీలంక మధ్య చివరి సిరీస్ జులై 2024లో జరిగింది. అది భారత ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ కు మొదటి పర్యటన కూడా. ఆ పర్యటనలో భారత జట్టు టీ20 సిరీస్‌ను గెలిచింది. అయితే శ్రీలంక వన్డే సిరీస్‌లో భారత్‌ను ఓడించింది.

# 1596 రోజుల తర్వాత బరిలోకి దిగుతున్న ఇంగ్లాండ్ పేసర్..
## భారత్‌కు దబిడిదిబిడి తప్పదా

**జోఫ్రా ఆర్చర్ 1596 రోజుల తర్వాత టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి రావడంతో ఇంగ్లాండ్ తమ లార్డ్స్ టెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించింది. ఈ మ్యాచ్ జూలై 10 నుంచి ప్రారంభం కానుంది. పేసర్‌లకు అనుకూలమైన పిచ్‌పై ఆర్చర్, బుమ్రా మధ్య పోరు ఉత్కంఠగా మారనుంది.**



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10 నుంచి లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ టెస్ట్ మ్యాచ్‌కు ఒక రోజు ముందే ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించింది. ఇందులో చాలా కాలం తర్వాత స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆర్చర్ దాదాపు 1596 రోజుల తర్వాత టెస్ట్ క్రికెట్ ఆడుతున్నాడు.

గత కొన్నేళ్లుగా ఈ 30ఏళ్ల ప్లేయర్ అనేక గాయాలతో సతమతమయ్యాడు. దీంతో నాలుగేళ్లకు పైగా అతను టెస్ట్ జట్టుకు దూరమయ్యాడు. ప్రస్తుతం గాయాల నుంచి తను పూర్తిగా కోలుకోవడంతో ఇప్పుడు లార్డ్స్‌లో జరిగే మూడో టెస్ట్‌లో తిరిగి జట్టులోకి వచ్చాడు. ఆర్చర్‌ను జోష్ టంగ్ స్థానంలో తుది జట్టులోకి తీసుకున్నారు. మిగతా జట్టులో ఎటువంటి మార్పులు లేవు. రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్ బ్యాటింగ్ యూనిట్ నిరాశపరిచింది. దీని ఫలితంగా 336 పరుగులతో భారీ ఓటమి ఎదురైంది. అయినా కూడా, ఇంగ్లాండ్ తమ జట్టుపై కాన్ఫిడెన్స్ గా ఉంది. కెప్టెన్ బెన్ స్టోక్స్, జాక్ క్రాలీల ఫామ్ ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా ఉంది. వెటరన్ జో రూట్ కూడా మధ్యలో తనేంటో మరోసారి నిరూపించుకోవాలి. గస్ అట్కిన్సన్ ను లార్డ్స్‌లో అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ, అతన్ని జట్టు యాజమాన్యం పక్కన పెట్టింది. అతను నాలుగో టెస్ట్‌లో ఆడే అవకాశం ఉంది. ఆ మ్యాచ్ తర్వాత ఆర్చర్‌కు ఓవల్‌లో జరిగే ఐదో టెస్ట్‌కు విశ్రాంతి ఇవ్వొచ్చు. అయితే, ఇది లార్డ్స్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడి ఉంటుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ చేతిలో 336 పరుగుల భారీ ఓటమి తర్వాత, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పిచ్ స్వభావం గురించి అసంతృప్తి వ్యక్తం చేశాడు. లార్డ్స్‌లో పేసర్‌లకు అనుకూలమైన పిచ్ కావాలని పేర్కొన్నాడు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, మూడో టెస్ట్‌లో పిచ్ ఎక్కువగా పేసర్‌లకే అనుకూలిస్తుంది. ఆర్చర్, జస్ ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో రెండు జట్లకు కొత్త డైనమిక్స్ ఏర్పడతాయి. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2–1 ఆధిక్యాన్ని సాధించగలదు. బెన్ డకెట్, జాక్ క్రాలీ, ఆలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జామీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రిడాన్ కార్సే, జోఫ్రా ఆర్చర్, షోయెబ్ బషీర్,

# ఓ పక్క లవ్.. మరో పక్క క్రికెట్
# రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్న శుభమన్..
## సారాతో సందడి చేసిన ప్రిన్స్





**యువరాజ్ సింగ్ ఛారిటీ డిన్నర్‌లో భారత టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో కలిసి కనిపించడం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. వారిద్దరి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పాత లవ్ రూమర్స్ మళ్ళీ ఊపందుకున్నాయి.**

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.

క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది.

శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

# ఐఫోన్, లాప్ టాప్ దొంగిలించింది..
## నా దగ్గర నుంచి లక్షలు వసూలు చేసింది.. దయాల్ దీనగాథ



**టీమిండియా పేసర్ యశ్ దయాల్‌పై లైంగిక వేధింపులు, మోసం ఆరోపణలతో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే, దయాల్ కూడా ఆ యువతిపై ఎదురు ఆరోపణలు చేశాడు. తన ఐఫోన్, ల్యాప్‌టాప్ దొంగిలించి, లక్షలు వసూలు చేసిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో ఏం జరుగుతుందో చూడాలి.**


టీమిండియా యువ పేసర్, ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున ఆడుతున్న యశ్ దయాల్ పై ఒక యువతి లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా నమోదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ కేసు తీవ్రతను గుర్తించిన దయాల్ తనపై వచ్చిన ఆరోపణలపై తొలిసారి స్పందించాడు. తనపై కేసు నమోదు చేసిన అమ్మాయిపైనే యశ్ దయాల్ పలు ఆరోపణలు చేశాడు. యువతిపై చర్యలు తీసుకోవాలని ప్రయాగ్‌రాజ్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఇంతకీ యువతిపై యశ్ దయాల్ చేసిన ఆరోపణలు ఏమిటంటే, తనపై అనేక ఆరోపణలు చేసిన ఆ యువతి తన ఐఫోన్, ల్యాప్‌టాప్ దొంగిలించిందని దయాల్ ఆరోపించాడు. అంతేకాకుండా, తన నుంచి లక్షల రూపాయలు తీసుకుని దుర్వినియోగం చేసిందని కూడా పేర్కొన్నాడు. లైంగిక వేధింపుల ఆరోపణలపై యశ్ దయాల్ స్పందిస్తూ.. 2021లో ఈ యువతి న్స్టాగ్రామ్‌లో పరిచయం అయింది. ఆ తర్వాత ఇన్‌స్టాగ్రామ్‌లోనే మా ఇద్దరి మధ్య మాటలు పెరిగాయి. మా మధ్య ఉన్న స్నేహాన్ని దుర్వినియోగం చేసుకుని, ఆ అమ్మాయి నాకు, నా కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగోలేదని అబద్ధం చెప్పి, చికిత్స కోసమని నా దగ్గర లక్షల రూపాయలు తీసుకుంది. ఈ డబ్బు తీసుకునేటప్పుడు వీలైనంత త్వరగా తిరిగి ఇస్తానని చెప్పుకొచ్చింది. కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా తిరిగి ఇవ్వలేదు. అంతేకాకుండా, ఆ అమ్మాయి నా ఐఫోన్ , ల్యాప్‌టాప్ దొంగిలించింది" అని యశ్ దయాల్ ఆరోపించాడు. ఈ విషయమై ప్రయాగ్‌రాజ్‌లోని ఖుల్దాబాద్ పోలీస్ స్టేషన్‌లో మూడు పేజీల ఫిర్యాదును కూడా నమోదు చేశాడు. ఆ యువతిపై వీలైనంత త్వరగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశాడు.

జులై 7న యశ్ దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందిరాపురం నివాసి అయిన ఒక యువతి ఫిర్యాదు చేసింది. యశ్ దయాల్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, అలాగే యశ్ దయాల్ తనను తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేశాడని చెప్పుకొచ్చింది. వారిని చాలాసార్లు కలిశానని ఆ యువతి ఆరోపించింది. ఇప్పుడు తనను పెళ్లి చేసుకోమని దయాల్‌ను అడిగినప్పుడు, అతను తనపై శారీరక దాడి చేశాడని ఆరోపిస్తూ యువతి ఫిర్యాదు నమోదు చేసింది. ఫిర్యాదు మేరకు దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీని తర్వాత యశ్ దయాల్, యువతిపై దొంగతనం, డబ్బు తీసుకున్న ఆరోపణలు చేయడం ద్వారా ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ముందుముందు ఇంకేం జరుగుతుందో చూడాలి.

ఫోటో క్లిక్



అమైరా దస్తూర్



# స్టార్ హీరో ఇంట కొత్త కారు అసలు సంగతేంటంటే?

రాజుగారు తలుచుకుంటే దెబ్బలకు కొదవా? అన్నట్లు సెలబ్రిటీలు తలుచకుంటే కొత్త కార్లకు కొదవా! సెలబ్రిటీ కోటీశ్వరులకు లగ్జరీ కార్లు కొనడం అన్నది చిటికేసినంత ఈజీ. తలుచుకుంటే గంటల వ్యవధి లోనే కోరుకున్న కారు ఇంటి ముందు ఉంటుంది. సెలబ్రిటీల్లో చాలా మందికి కొత్త కార్లు కొనడం అన్నా? కార్ల కలెక్షన్ అన్నా చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. అలాంటి వాళ్లలో బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ కూడా ఒకరు. ఇప్పటికే రణవీర్ సింగ్ ఇంట రేంజ్ రోవర్, లంబోర్గిని, ఆస్టన్ మార్టిన్, మెర్సిడెస్-బెంజ్, జాగ్వార్, ఆడి , టయోటాతో సహా అనేక రకాల హై-ఎండ్ కార్లు ఉన్నాయి. అయినా మార్కెట్ లోకి ఏదైనా నచ్చిన కొత్త కారు వచ్చిందంటే దాని సంగతేంటో చూడాలంటారాయన. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రీమియం బ్రాండ్ హమ్మ ర్ నుండి రిలీజ్ అయిన వాహనం ఇప్పుడు అతని ఇంటిముందు కొలువు దీరింది. అన్ని రకాల పన్నులతో సహా, ఈ కారు విలువ 5 కోట్లు అని తెలుస్తోంది.హమ్మర్ నుండి వచ్చిన స్పెషల్ ఎడిషన్ ఇది. ఒమేగా స్పెషల్ ఎడిషన్ సిరీస్‌లో భాగంగా కంపెనీ ప్రపం చవ్యాప్తంగా 1,000 యూనిట్లను మాత్రమే తయారు చేసింది. వాటిలో ఒకటి ఇప్పుడు రణ్‌వీర్ ఇంటికి చేరింది. ఈ కారు అత్యున్నత స్థాయి లగ్జరీ , భద్రతా ప్రమాణాలను కలిగి ఉంది. ఈ కారు 4 గంటల ఛార్జింగ్ తో 600 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. ఇలా కార్లుకొనే అలవాటు రణవీర్ కు చాలా కాలంగా ఉంది.ఆయన పారితోషికంలో సగ భాగం కొత్త కార్ల కోసమే కేటాయిస్తారని సమాచారం. రణవీర్ సింగ్ కెరీర్ ఆరంభంలో మారుతి సుజుకి సియాజ్‌ను కొన్నారు. ఇప్పటికీ ఆ కారు అలాగే చెక్కు చెదరకుండా గ్యారేజ్ లో ఉంది. అయితే ఈ కార్లు అన్నింటికంటే రణవీర్ ఎక్కువగా పసుపు రంగు లంబోర్గినిని ఇష్టపడతాడు.అలాగే ఆయన హీరోగా నటిస్తోన్న 'ధురందర్' కూడా రిలీజ్ రెడీ అవుతుంది. ఈ రెండు సందర్భాల్లోనూ రణవీర్ కొత్త కారును కొనడం ఆసక్తికరం. మరి ఈ కారును భార్య దీపికా పదుకొణే గిఫ్ట్ గా కొనిచ్చిందా? అన్న సందేహం లేకపోలేదు.

# ఆ సర్జరీతో ఫేస్ మారుతుందని భయపడుతున్న యంగ్ హీరో




కష్టసుఖాలు, బాధలు, ఆరోగ్య సమస్యలు వీటికి సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు ఎవరూ అతీతులు కాదు. అయితే కొంతమంది సెలబ్రిటీలు తమ సమస్యలను బయటపడి చెప్తే మరికొందరు మాత్రం చెప్పకుండా దాచేస్తారు. సోషల్ మీడియా వాడకం పెరిగాక సెలబ్రిటీలు కూడా ప్రతీదీ తమ ఫ్యాన్స్ తో షేర్ చేసుకోవడానికి ఇష్టపడుతున్నారు.సినీ ఇండస్ట్రీలో స్టార్లుగా రాణిస్తున్న సెలబ్రిటీలు చాలా మంది రకరకాల సమస్యలతో బాధపడుతూ ఉంటారు. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ కూడా ఇప్పుడు అలాంటి ఓ సమస్యతోనే బాధపడుతున్నారట. తెలుగుతో పాటూ తమిళ ఇండస్ట్రీలో కూడా హీరోగా రాణిస్తున్న సందీప్ కిషన్ ఓ అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలుస్తోంది.మొన్నా మధ్య ఓ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొన్న సందీప్ తనకున్న సమస్య గురించి బయటపెట్టారు. సందీప్ సైనస్ తో బాధపడుతున్నారట. సినిమా షుటింగ్ లో ఉన్నప్పుడు బ్రేక్ దొరికితే కారావ్యాన్ లోకి వెళ్లి నిద్రపోతానని, అలా పడుకున్నప్పుడు తన ముక్కు నుంచి వెనుక పార్ట్ వరకు మొత్తం బ్లాక్ అవుతుందని, ప్రతీ రోజూ ఉదయం నిద్ర లేవగానే కూడా ఇదే సమస్య అని సందీప్ వెల్లడించారు.అందుకే ఉదయం లేవగానే అమ్మానాన్నతో కూడా మాట్లాడకుండా వేడిగా టీ తాగి, మెడిటేషన్ మ్యూజిక్ తో పాటూ స్తోత్రాలు విని ఆ తర్వాతే ఎవరితోనైనా మాట్లాడతానని తెలిపారు సందీప్. అయితే ఈ ప్రాబ్లమ్ నుంచి బయటపడటానికి సర్జరీ చేయించుకోవాలని, కానీ ఆపరేషన్ చేయించుకుంటే ముక్కు, ముఖం మారిపోతుందని భయమేసి చేయించుకోవడం లేదని సందీప్ తెలిపారు. దాంతో పాటూ సర్జరీ తర్వాత నెల రోజుల పాటూ షుటింగ్స్ ఏమీ లేకుండా ఉండాలని, ఊపిరి పీల్చుకోవడానికి కూడా కష్టపడాలని అందుకే తనకు సర్జరీ అంటే భయమని సందీప్ పేర్కొన్నారు.ఎ

# ప్రభాస్, రణ్వీర్ అలా చేయరని అనుకుంటున్నా- ఎందుకంటే?




అయితే రెండు సినిమా రిలీజ్ లు క్లాష్ అవ్వడంపై సంజయ్ దత్ మాట్లాడారు.బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక పాత్రలో లోనే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లోనూ నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గతేడాది 'డబుల్ ఇస్మార్ట్'లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఇక ఆయన ప్రస్తుతం పలు చిత్రాలతో బీజీగా ఉన్నారు. అందులో రెబల్ స్టార్ ప్రభాస్ 'రాజాసాబ్', బాలీవుడ్ స్టార్ హీరో రణ్వీర్ సింగ్ 'దురంధర్' సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ సినిమాలకు సంబంధించిన రెండు టీజర్లు విడుదల అయ్యాయి. ఈ రెండింట్లోనూ సంజయ్ ది కీలక పాత్ర అని టీజర్ చూస్తే అర్థమైపోతోంది. ఇటు టాలీవుడ్ లో రాజాసాబ్, అటు బాలీవుడ్ లో దురంధర్ సినిమాలపై అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే రెండు సినిమాలో ఒకే రోజు డిసెంబర్ 05న రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.అయితే రెండు సినిమా రిలీజ్ లు క్లాష్ అవ్వడంపై సంజయ్ దత్ మాట్లాడారు. ఆయన లీడ్ రోల్ లో నటించిన  ది డెవిల్ సినిమాలో నటించారు. ఈ సినిమా టీజర్ గురువారం రిలీజ్ అయింది. ఈ క్రమంలో మేకర్స్ టీజర్ రీలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సంజయ్కు రాజాసాబ్, దురంధర్ సినిమా రిలీజ్ క్లాష్ గురించి మీడియా క్వశ్చన్ అడిగారు.రీసెంట్గా రిలీజ్ అయిన రాజాసాబ్, దురంధర్ రెండు టీజర్లలో మీ లుక్ సూపర్ గా ఉంది. అయితే ఈ రెండు సినిమాలు ఒకే రోజు రిలీజ్ కానున్నాయి. ఒకే రోజు ఫ్యాన్స్ మిమ్మల్ని రెండు డిఫరెంట్ లుక్స్ లో చూడనున్నారు. మరి ఈ క్లాష్ గురించి మీరు ఏమంటారు? అని అడిగిన ప్రశ్నకు సంజయ్ ఇలా సమాధానం ఇచ్చారు.రాజాసాబ్, దురంధర్ రెండు సినిమాల్లో నాది భిన్నమైన పాత్రలు. ఒక్కో సినిమాలో ఒక్కో పాత్ర. ప్రేక్షకులు నా పాత్రను ఎంజాయ్ చేస్తారు. అందుకే ఈ రెండు సినిమాలు ఒకే రోజు రిలీజ్ కావొద్దని కోరుకుంటున్నా. అలా కావనే అనుకుంటున్నాను కూడా. ఎందుకంటే ఒక్కో సినిమాకు ఒక్కో జర్నీ ఉంటుంది.కాగా,  ది డెవిల్ సినిమాను ప్రేమ్ తెరకెక్కించారు. ఇందులో సంజయ్ దత్తోపాటు శిల్పా శెట్టి, ధ్రువ్ రార్జ, పూనమ్ జవార్, రమేశ్ అరవింద్, వీ రవిచంద్రన్, నోరా ఫతేహీ ఆయా పాత్రల్లో నటించారు. ఈ సినిమా 2026 జూలై 10న రిలీజ్ కానుంది.

# కూలీ: సౌండ్ పెంచేలా పూజా హెగ్డే గ్లామర్ ట్రీట్




రజనీకాంత్ హీరోగా, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్టైనర్ 'కూలీ'పై ఎప్పుడో మొదలైన హైప్ ఇంకా పెరుగుతూనే ఉంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, మ్యూజికల్ బిట్, స్టార్ క్యాస్టింగ్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, అన్బరివ్ యాక్షన్ మాస్టర్స్ హ్యాండిల్ చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. అగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.ఈ సినిమాలో రజనీకాంత్, నాగార్జున, శృతి హాసన్, సత్యరాజ్, అమీర్ ఖాన్ లాంటి తారాగణం ఉన్నప్పటికీ, ఇప్పుడు మరో క్రేజీ సాంగ్ కు సంబంధించిన అప్‌డేట్ వైరల్ అవుతోంది. అదే.. 'మోనికా' అనే సాంగ్. ఈ పాటలో గ్లామరస్ గర్ల్ పూజా హెగ్డే స్పెషల్ గా హైలెట్ కానుంది. ఈ సందర్భంగా 'మోనికా' అంటూ విడుదల చేసిన పోస్టర్ ఇప్పుడు ట్రెండింగ్‌లో ఉంది.పోస్టర్‌లో పూజా హెగ్డే ఎర్ర గౌన్‌లో గ్రేస్ ఫుల్‌గా కనిపిస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌గా బిగ్ రెడ్ కర్టెన్ వుండగా.. మోనికా క్యారెక్టర్‌ను ప్రెజెంట్ చేసే విధానం సినిమాకి ఉన్న విజువల్ స్టైల్‌ను హైలైట్ చేస్తోంది. ఈ లుక్‌లో పూజా చాలా గ్లామరస్‌గా ఉండగా, క్యారెక్టర్‌కి కావాల్సిన గ్లామర్ టచ్ ను గట్టిగానే చూపించారు.ఈ పాట చిత్రం నుండి రెండో సింగిల్ కావడం, మోనికా పాత్రకు ప్రత్యేకంగా ఈ లుక్ రివీల్ చేయడం చూస్తే.. సినిమాలో పూజా పాత్ర ఓ స్పెషల్ యాడిషన్ అని తెలుస్తోంది. జులై 11న సాయంత్రం 6 గంటలకు ఈ సాంగ్ విడుదల కానుంది. మాస్ మసాలా సినిమాల్లో స్పెషల్ సాంగ్‌లు ఎలా ఉంటాయో తెలుసు కాబట్టి, మోనికా సాంగ్ కూడా అలాంటి బ్లాక్‌బస్టర్ అయ్యే ఛాన్స్ ఎక్కువే. టీజర్, ఫస్ట్ సింగిల్‌కు వచ్చిన రెస్పాన్స్ చూస్తే ఈ పాటకు కూడా భారీ రెస్పాన్స్ రావడం ఖాయం.పూజా హెగ్డే కోలీవుడ్‌లో సూర్యతో చేసిన 'రెట్రో' తర్వాత 'కూలీ'లో ఇలా కనిపిస్తుండడం విశేషం. గ్లామర్‌తో పాటు డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌లోనూ ఆమెకు ప్రత్యేక క్రేజ్ ఉంది. ఈ పాట ఆమె కెరీర్‌కు మళ్లీ స్పీడ్ ఇస్తుందని భావిస్తున్నారు. అందుకే మోనికా పాత్రకు స్పెషల్ ప్రమోషన్ ఇస్తూ సినిమా బజ్‌ను మళ్ళీ పెంచారు. మొత్తానికి 'కూలీ'లో మోనికా సాంగ్‌తో పూజా దుమ్మురేపేందుకు రెడీ అయిపోయారు.

# వీరమల్లు నిర్మాతకు పవన్ మరో గిఫ్ట్ కూడా ఇస్తున్నారా?



'హరిహరవీరమల్లు' చిత్రంతో నిర్మాత ఏ.ఎం రత్నం పేరు మళ్లీ వైరల్ అవుతోన్న సంగతి తెలిసిందే. సాధారణంగా ఏ నిర్మాతకైనా ఇంత గ్యాప్ వస్తే మరో హీరోతో సినిమా చేసుకోవాలని చూస్తారు. కానీ రత్నం ఆ ఛాన్స్ తీసుకోకుండా పవన్ కళ్యాణ్ మీద నమ్మకంతో ఎదురు చూసి చివరకు ఐదున్నేళ్లకు వీరమల్లును పూర్తి చేసి రిలీజ్ చేస్తున్నారు. ఈ కారణంగా రత్నం సినిమా కోసం అదనంగా చాలా ఖర్చు కూడా చేయాల్సి వచ్చింది. వడ్డీ బారాలు కూడా మోసారు. ఈ క్రమంలోనే వీరమల్లుకు పారితోషికం విషయంలో పవన్ మినహాయింపు కూడా ఇచ్చారు. రత్నం-పవన్ మధ్య మంచి మైత్రీ కూడా ఉంది.ఆ రకంగా రత్నం కు కొంత వ్యక్తిగతంగా కలిసొచ్చింది. ఇప్పుడా పరిచయమే ఏ.ఎం రత్నంకు పదవి కూడా కట్టబెట్టబోతుంది? అన్న ఓ వార్త వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఎఫ్ డీసీ చైర్మన్ గా రత్నంని నియమించాలని పవన్ భావిస్తున్నారట. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని రత్నం ముందుకు తీసుకెళ్తే ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. పవన్ ఆ రకంగా ఆలోచిస్తున్నారని... అధికారికంగా ప్రకటన వచ్చే వరకూ వెయిట్ చేద్దామని సూచించారు. దీంతో ఇప్పుడీ అంశం నెట్టింట చర్చగా మారింది.జనసేన పార్టీకి సంబంధించిన వ్యవహారాల్లో రత్నం భాగస్వామి అయ్యారు. ఎప్పటికప్పుడు తన మద్దతు ప్రకటించేవారు. ఆ రకంగా పార్టీకి తన రూపేణా కొంత భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలోనే పవన్ కూడా పదవి విషయంలో రత్నం వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇదే పదవి విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదిలో ఇంకెవరైనా ఉన్నారా? పవన్ సూచించిన వ్యక్తికే కేటాయిస్తారా? అన్నది తెలియాలి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339